జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు - వార్త ఆగదు



తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికి అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435



PUBLISHED: TG & AP | సంపుటి : 1 | సంచిక: 81 | గురువారం 14 ఆగస్టు - 2025 | పేజీలు : 8 | వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.


## రానున్న మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలి.. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు

%హైదరాబాద్, ఆగస్టు13 (సందేశం టైమ్స్) : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు పడుతుండటంతో ప్రభుత్వం అలర్ట్ అయింది. హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆయా శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (బుధవారం) వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్లౌడ్ బరెస్ట్ సందర్భంలో అనుసరించాల్సిన కార్యచరణ, తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు.రానున్న మూడు రోజులు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేసి అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అధికార యంత్రాంగానికి ముఖ్యమంత్రి కీలక సూచనలు చేశారు. ముంపు ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని మార్గనిర్దేశం చేశారు. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు ఎక్కడికక్కడ అప్రమత్తంగా ఉండాలని, మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్‌లు, జనరేటర్లు సిద్ధంగా ఉంచుకోవాలని




సూచించారు. డ్రైనేజ్ వ్యవస్థను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, అత్యధిక వర్షాలు పడే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని నిర్దేశించారు సీఎం రేవంత్‌రెడ్డి. హైదరాబాద్ నగరంలోని మూడు కమిషనరేట్‌లలో ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సహకారం తీసుకోవాలని సూచించారు. వర్షాలు, వరదల పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఎఫ్ఎం రేడియోల్లో అలర్ట్ చేయాలని దిశా నిర్దేశం చేశారు. పరిస్థితులను బట్టి స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించాని సూచించారు.

## కేంద్రం తెలంగాణను పక్కన పెడుతుంది : శ్రీధర్ బాబు

హైదరాబాద్:ఆగస్టు13 (సందేశం టైమ్స్) కేంద్ర ప్రభుత్వంపై ఐటీ మంత్రి శ్రీధర్ బాబు మరోసారి విమర్శలతో విరుచుకుపడ్డారు. తెలంగాణకు వచ్చే కంపెనీలకు అనుమతి ఇచ్చే విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందని ఆరోపించారు. తెలంగాణపై కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని విమర్శించారు. (బుధవారం) ఆయన మీడియాతో మాట్లాడారుకేంద్ర ప్రభుత్వం ఏపీకి కొత్త ప్రాజెక్టులు కేటాయించి, తెలంగాణను పక్కన పెడుతోందని మంత్రి శ్రీధర్ బాబు ఆరోపించారు. తెలంగాణకు రావాల్సిన సెమీ కండక్టర్ యూనిట్‌ను ఏపీకి తరలించారని మండిపడ్డారు. ప్రపంచస్థాయి అధునాతన ప్యాకేజింగ్ కంపెనీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఇందుకోసం మహేశ్వరంలో 10 ఎకరాల విలువైన భూమిని కేటాయించడం



జరిగింది. రాయితీలు ఇచ్చేందుకు ఆమోదిస్తూ.. అన్ని అనుమతులను పూర్తి చేశామని ఆయన పేర్కొన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం పరిశ్రమ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏపీలో సెమీ కండక్టర్ యూనిట్ ప్రాజెక్టుకే కేంద్రం ఆమోదం తెలిపిందని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు అక్కడ ఎలాంటి భూకేటాయింపులు జరగలేదని స్పష్టం చేశారు. ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమైనా వారికి అనుమతులు ఎలా ఇచ్చారని ఆయన ప్రశ్నించారు.

## ఎమ్మెల్సీల రద్దు సగం సమాచారం మాత్రమే.. అద్దంకి సంచలన వ్యాఖ్యలు..

హైదరాబాద్:ఆగస్టు13 (సందేశం టైమ్స్) ఎమ్మెల్సీలు కోదండరాం, అమీర్ అలీఖాన్‌ల విషయంలో సుప్రీంకోర్టు నిర్ణయంపై ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్పందించారు. కోదండరాం, అమీర్ అలీఖాన్‌ల ఎమ్మెల్సీ రద్దు అయినట్లు వచ్చిన సగం సమాచారంతో బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. వారిద్దరి విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కాంగ్రెస్ ప్రభుత్వం గమనిస్తుందని చెప్పుకొచ్చారు.సుప్రీంకోర్టు పూర్తి వాదనలను వినడానికి సెప్టెంబర్ 17 తేదీని నిర్ణయించిందని అద్దంకి దయాకర్ పేర్కొన్నారు. ఆ రోజు తమకున్న సానుకూల అంశాలు



న్యాయస్థానానికి విన్నవిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 17 జరిగే ఫైనల్ హియరింగ్‌లో తమ వైపే న్యాయం ఉందని ప్రూవ్ చేయగలమని ధీమా వ్యక్తం చేశారు. గత గవర్నర్ తిరస్కరించిన ఖాళీలను రెండు సంవత్సరాలు నింపకుండా తమ ప్రభుత్వం ఉండలేదని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. తమ ప్రపోజల్స్‌కు గవర్నర్ సానుకూల నిర్ణయం తీసుకున్నారని అద్దంకి దయాకర్ వివరించారు. వారిద్దరు ఎమ్మెల్సీలుగా అసెంబ్లీ, మండలిలో ప్రమాణ స్వీకారం చేశారని గుర్తు చేశారు. సభలో కూడా పాల్గొన్నారని పేర్కొన్నారు. వాటి అన్నింటిని తాము సుప్రీంకోర్టుకు వివరిస్తామని చెప్పారు. గతంలో కేసీఆర్ సరైన నియామకం చేయకపోవడం లేక సరైన పత్రాలు సమర్పించకపోవడంతో అప్పటి గవర్నర్ తమిళిసై ఆ ఎమ్మెల్సీలను తిరస్కరించారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ లాగా కోర్టుకు, రాజ్యాంగానికి వ్యతిరేకంగా.. ఏ నియామకం చేయలేదని అద్దంకి స్పష్టం చేశారు.

## ప్రజలకు హైడ్రా కమిషనర్ కీలక సూచన



హైదరాబాద్,ఆగస్టు13 (సందేశం టైమ్స్)భారీ వర్షాలు కురుస్తాయంటూ వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో అవసరమైతే తప్పా.. బయటకు రావద్దని హైదరాబాద్ నగర ప్రజలకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. బుధవారం సాయంత్రం నుంచి శుక్రవారం ఉదయం వరకు భారీ వర్షాలు కురవనున్నాయంటూ వాతావరణ శాఖ తెలిపిందని.. దీంతో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఆయన సూచించారు.బుధవారం హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో రంగనాథ్ మాట్లాడుతూ.. ఎంతటి విపత్తు ఎదురైనా.. వాటిని ఎదుర్కొనేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ, ట్రాఫిక్, జలమండలి, విద్యుత్ అధికారుల సమన్వయంతో పని చేస్తున్నామని ఆయన వివరించారు. అలాగే లోతట్టు ప్రాంతాల్లో భారీగా వరద నీరు వస్తే.. ప్రజలను రక్షించేందుకు బోట్స్‌తో సహా అన్నింటిని సిద్ధం చేశామని చెప్పారు.అయితే రాత్రి సమయంలో వర్షపాతం అధికంగా నమోదయ్యే అవకాశాలు ఉండడంతో.. ఈ రోజు రాత్రి నుంచి హైడ్రా బృందాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. నాలాల కబ్జాల కారణంగానే రహదారులపైకి భారీగా వరద నీరు వస్తుందని ఆయన తెలిపారు.

## దొంగ ఓట్లతో రాజకీయం చేయాల్సిన అవసరం లేదు: బీజేపీ ఎంపీ



హైదరాబాద్,ఆగస్టు13 (సందేశం టైమ్స్)దొంగ ఓట్లతో రాజకీయం చేయాల్సిన అవసరం తమకు లేదని బీజేపీ ఎంపీ ఎం. రఘునందన్ రావు స్పష్టం చేశారు. అందుకే ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) చేపడుతున్నామన్నారు. ఈ ప్రత్యేక సమగ్ర సవరణ తెలంగాణలో సైతం జరపాలని ఆయన రేవంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌లో ఎంపీ రఘునందన్ రావు విలేకర్లతో మాట్లాడుతూ.. దొంగ ఓట్లు ఎవరు చేశారో విచారణ జరిపి నిజాలు నిగ్గు తేల్చాలన్నారు. ఈ తప్పు ఎవరు చేసినా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఆయన సూచించారు. అయితే కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ.. దొంగ ఓట్లు ఉన్నాయంటారని.. కానీ ఆయనే ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తున్నారని మండిపడ్డారు. మరి వాటిని ఎలా ఏరిపారేయాలో రాహుల్ గాంధీనే చెప్పాలని వ్యంగ్యంగా అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే తెలంగాణలో ప్రత్యేక సమగ్ర సవరణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వానికి రఘునందన్ రావు సూచించారు.ఇక ఓట్ల చోరీపై బాధ్యత ఉన్న నేతలు సైతం కనీస బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేక సమగ్ర సవరణ ఎందుకు అవసరమనే అంశంపై ఒక చిన్న ఉదాహరణ చెబుతానన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా పటాన్‌చెరువులోని ఐలాపూర్‌లో ఒక చిన్న పొరపాటు జరిగిందని చెప్పారు.

## పూరి ఆలయానికి భద్రతా ముప్పు.. గోడలపై హెచ్చరిక రాతలు



పూరి:ఆగస్టు13 (సందేశం టైమ్స్) ఒడిశా లోని పూరి ఆలయ భద్రతపై మరోసారి సందేహాలు నెలకొన్నాయి. ఆలయాన్ని ధ్వంసం చేస్తామంటూ 'మా ఠాకురాణి మందిరం' గోడలపై హెచ్చరికలతో కూడిన రాతలు బుధవారంనాడు కనిపించడం ఈ ఆందోళనలకు దారితీసింది. టెంపుల్ పరిక్రమ ప్రాజెక్ట్ పాత్ వే ఎంట్రన్స్ సమీపంలో ఈ ఆలయం ఉంది.గోడలపై రాసిన రాతల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేరు కూడా ఉండటంతో స్థానికులు, అధికార యంత్రాంగం ఉలిక్కిపాటుకు గురయ్యారు. ఆలయాన్ని ఉగ్రవాదులు ధ్వంసం చేయనున్నట్టు ఆ హెచ్చరిక రాతల్లో ఉంది.

## సుప్రీంకోర్టు సంచలన తీర్పు.. ఎమ్మెల్సీ కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు

ఢిల్లీ: ఆగస్టు13 (సందేశం టైమ్స్)సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ కోటాలో ఎన్నికైన ఎమ్మెల్సీ కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ.. సుప్రీం ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పిటిషన్‌లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది.రెండు ఎమ్మెల్సీ స్థానాలలో తాజా నామినేషన్లు తమ తుది తీర్పుకి లోబడే ఉంటాయని సుప్రీంకోర్టు చెప్పుకొచ్చింది. కోదండరాం, అలీఖాన్‌లు తెలంగాణ గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా నియామకం అయిన విషయం తెలిసిందే. అయితే వీరి నియామకం అక్రమంగా




జరిగిందని.. దాసోజు శ్రవణ్, సత్యనారాయణలు గవర్నర్‌కు తెలిపారు. గవర్నర్ వీరి వాదనను తిరస్కరించడంతో.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వారి నియామకాలపై విచారణ జరిపి నియామకాన్ని రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంను కోరారు.ఈ మేరకు విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. ఆగస్టు 14, 2024 తీర్పులో మార్పులు చేస్తూ.. వారి నియామకం చెల్లదని తీర్పును వెలువరించింది.

# సన కాలేజీలో నిషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యాల వినియోగంకి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ......

యువత మత్తుకు దూరంగా ఉండాలి........

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటూ విద్యార్థులచే ప్రతిజ్ఞ.....

మత్తు పదార్థాలు వినియోగిస్తే బంగారు భవిష్యత్తు అంధకారం........

కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి.......





మత్తు పదార్థాల వినియోగం వల్ల భవిష్యత్ అంధకారం అవుతుందని కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని సన ఇంజనీరింగ్ కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలన పట్ల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మత్తుపదార్థాలు ఉపయోగించినా, రవాణా చేసిన చట్ట రిత్యా నేరమన్నారు. మత్తు పదార్థాల కేసుల్లో విద్యార్థులు ఇరుక్కుంటే మంచి భవిష్యత్తు కోల్పోయి జీవితం అంధకారం అవుతుందని తెలిపారు. కష్టపడి చదువుకొని జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. డ్రగ్స్ రహిత భారత దేశంగా తీర్చిదిద్దుతామంటూ మత్తుకు దూరంగా ఉండాలని డీఎస్పీ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి, అనంతగిరి ఎస్ఐ నవీన్ కుమార్, కళాశాల డైరెక్టర్ నవమన్, కృష్ణారావు నాగ ప్రసాద్ గోపి రెడ్డి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు...........

# భారీ వర్షాలు వరద ప్రవాహాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి, నారింజ వాగులలో వరద నీరు భారీగా చేరిక



పి ప్రావిణ్య జిల్లా కలెక్టర్ ఎస్పీ పరితోష్ పంకజ్ తో కలిసి వరద ప్రభావ ప్రాంతాల పరిశీలన చేసిన కలెక్టర్. గర్భిణీ స్త్రీలను ముందుగానే సమీప ఆసుపత్రులకు తరలించాలి. బ్రిడ్జిలు వాగులు వంకల వద్దకు ప్రజలు వెళ్ళరాదు . అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు బయటకు రావద్దు. కంట్రోల్ రూమ్ నెంబర్ 08455 276155



సందేశం టైమ్స్,:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 13ఆగస్టు: జిల్లాలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల వాగులు వంకలు పొంగి పొర్లు తున్నాయని ఈ వరదల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. జిల్లా ఎస్పీ పరి తోష్ పంకజ్ తో కలిసి కలెక్టర్ బుధవారం జహీరాబాద్ నుండి బూచినెల్లి గ్రామం వెళ్లే మార్గంలో ఉన్న బ్రిడ్జిని కలెక్టర్ పరిశీలించారు. నారింజ వాగు నుండి వచ్చే వరదను ఎస్పీతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ అధికారులు, నారింజవాగు పరివాహక ప్రాంతం వివరాలను తెలిపే మ్యాపు ద్వారా కలెక్టర్కు వరద ఉధృతిని వివరించారు. భారీ వర్షాల కారణంగా జహీరాబాద్ న్యాల్కల్ తదితర ప్రాంతాల్లో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో ఆయా ప్రాంతాలలో స్థానిక పరిస్థితులను కలెక్టర్ ఎస్పీలు సమీక్షించారు. భారీ వర్షాలు ఈదురుగాలును వరద ప్రవాహాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా నదులు ,వాగులు ,చెరువులు, కల్వర్టులు, బ్రిడ్జ్ ల వద్దకు ప్రజలు వెళ్లకూడదని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితులలో తప్ప , ప్రయాణాలు చేయకూడదని సూచించారు . అన్ని శాఖల అధికారులు సిబ్బంది, తమ కార్యస్థానాలలో అందుబాటులో ఉండి ప్రజలకు తక్షణ సహాయక చర్యలు అందించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. వర్షాలు , గాలులు ఎక్కువగా ఉన్న సమయంలో విద్యుత్ స్తంభాలు వైర్లు ట్రాన్స్ఫార్మర్లు తాకరాదని కరెంటు ప్రమాదాల నుండి రక్షణ కోసం అందరూ సరైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్పీలు న్యాల్కల్ మండలం నారింజ వాగుకు వర్షానికి వచ్చే వరదను కలెక్టర్ ఎస్పీలు పరిశీలించారు. నారింజ ప్రాజెక్టు నీటి సామర్థ్యం ఎంత ఉంది అని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు వాగు దగ్గరికి ఎవరు రాకుండా చర్యలు తీసుకోవాలని నేటిపారుదల శాఖ అధికారులకు ఆదేశించారు.వాగు కు వరద ఏ ప్రాంతాల నుండి వస్తుంది వరద ఉధృతి ఎంత ఉండొచ్చు అనే విషయాలను నీటిపారుదల శాఖ అధికారులు నరింజ వాగు ప్రవహించే ఏరియా ను మ్యాపు ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మండలంలోని రాయిపల్లి గ్రామ శివారులోని జాతీయ రహదారి బ్రిడ్జిలు జిల్లా కలెక్టర్ ఎస్పీలు నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. వర్షాల కారణంగా ఎక్కడైనా అడ్డంకులు రహదారిలో దెబ్బతినే ప్రమాదం ఉంటే వెంటనే సమాచారం అందించాలని సూచించారు. భారీ వర్షాలు దృష్ట్యా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వర్షాల వల్ల ఇబ్బందులు కలిగిన వరద పరిస్థితిలో ఉంటే వెంటనే కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 08455 – 276155 కు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య , బూచి నెల్లి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. గ్రామంలో గర్భిణీ స్త్రీలను గుర్తించి వర్షాల కారణంగా అనుకోని అత్యవసర పరిస్థితులు తలెత్తకుండా ముందుగానే వారిని సమీప ఆసుపత్రులకు తరలించాల్సిందిగా ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ సందర్భముగా జహీరాబాద్ ఆర్డీఓ రాం రెడ్డి , తహసీల్దార్ దశరథ్ ,నీటి పారుదల శాఖ అధికారులు ,రెవెన్యూ అధికారులు ,పంచాయతీరాజ్ అధికారులు వెంట ఉన్నారు

# నల్లవాగు ప్రాజెక్ట్ ను సందర్శించిన

## నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 13ఆగస్టు సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్ట్ ను గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా నల్లవాగు ప్రాజెక్ట్ లోకి ఎంత మొత్తం లో నీరు నిల్వ అయ్యిందని అధికారులతో కలిసి ఈరోజు నల్లవాగు ప్రాజెక్ట్ ను సందర్శించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి వారితో పాటు దారం శంకర్ సెట్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,శంకర్ ముదిరాజ్, శ్రీను పాటిల్ మాజీ సర్పంచ్, జ్ఞానేశ్వర్ పాటిల్,జైరాజ్, పురుషోత్త%శీ%,కృష్ణ, తదితరులు ఉన్నారు

# రాష్ట్రానికి నేటి నుంచి 3 రోజుల పాటు భారీ వర్ష సూచన ఉన్నందున ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని

## మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు.



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 13ఆగస్టు: హాస్పిటళ్ల సూపరింటెండెంట్లు, ఆర్ఎంవోలు, మెడికల్ ఆఫీసర్లు, డాక్టర్లు, సిబ్బంది ఈ మూడు రోజులు కచ్చితంగా హాస్పిటల్స్‌లోనే ఉండాలన్నారు. ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అందరి సెలవులు రద్దు చేయాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు.అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు, గర్భిణులకు తక్షణమే వైద్య సేవలు అందించాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎస్టిమేటెడ్ డెలివరీ డేట్ దగ్గరగా ఉన్న గర్భిణులను హాస్పిటల్స్‌లోని బర్త్ వెయిటింగ్ రూమ్స్‌కు తరలించి సేవలందించాలన్నారు. అంబులెన్స్‌లు, 102 వాహనాలు అన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, ఎక్కడ ఎమర్జెన్సీ ఉన్నా తక్షణమే వెళ్లి పేషెంట్‌ను తరలించేలా డ్రైవర్లు, ఈఎంటీలను 24 గంటలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. హాస్పిటళ్లలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, పవర్ కట్ అయిన మరుక్షణమే జనరేటర్స్ ప్రారంభించి రోగులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలన్నారు

# నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్

## న్యాల్ కల్ మండల వైస్ చైర్మన్ నర్సింహులు

## మండల ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 13ఆగస్టు: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ మున్సిపల్ కేంద్రంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర కార్యాలయంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ జాతీయ చైర్మన్ మహతాబ్ రాయ్,ఇండియా ఇన్చార్జి, రాష్ట్ర అధ్యక్షులు బి సర్వేందర్,రాష్ట్ర చైర్మన్ రహీం వారి ఆదేశానుసారంగా బుధవారం రోజున నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ జిల్లా అధ్యక్షులు కృష్ణ, జిల్లా చైర్మన్ అఖిల్, జిల్లా చైర్మన్ రాజ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ మైనుద్దీన్ ఖురేషి ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రహీమ్,వైస్ చైర్మన్ వై పండరి, రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ గౌస్ చిస్తీ లు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ న్యాల్ కల్ మండల వైస్ చైర్మన్ గా న్యాల్ కల్ మండల కేంద్రానికి చెందిన మూన్నూర్ నర్సింహులు మరియు న్యాల్ కల్ మండల ప్రధాన కార్యదర్శి గా న్యాల్ కల్ మండల పరిధిలో చేనిగేపల్లి గ్రామానికి చెందిన విష్ణువర్ధన్ రెడ్డి నియమిస్తున్నట్లు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీం పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రెసిడెంట్ బైండ్ల క్రిష్ణ మాట్లాడుతూ...న్యాల్ కల్ మండల తో పాటు ప్రతి గ్రామాల్లో లోని విద్య, వైద్యం, ఆరోగ్యం, న్యాయం, రెవెన్యూ , రైతు,మహిళ సమస్యలపైన స్పందించి వారి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ,విద్యార్థులకు ప్రజలకు న్యాయం చేయాలని తెలిపారు.నూతనంగా నియమకమైన నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ మండల వైస్ చైర్మన్, ప్రధాన కార్యదర్శి లు మాట్లాడుతూ... నాకు ఈ అవకాశం ఇచ్చిన జిల్లా ప్రెసిడెంట్,జిల్లా చైర్మన్, ప్రధాన కార్యదర్శి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది. న్యాల్ కల్ మండల పరిధిలోని మహిళ, ప్రజల,రైతుల, విద్యార్థుల, రెవెన్యూ, సమస్యల పైన పోరాడుతు నా వంతు కర్తవ్యంగా, బాధ్యతాయుతంగా,నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ యొక్క నియమాలను ఎల్లప్పుడూ నడుచుకుంటానని , నడుచుకొని సేవా దృక్పథంతో ముందుకు వెళ్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# నూతన వస్త్రధారణ కార్యక్రమంలో పాల్గొన్న

## అంబేడ్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీం జిల్లా కమిటీ సభ్యులు



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 13ఆగస్టు సంగారెడ్డి జిల్లా: నారాయణఖేడ్ నియోజకవర్గంలో నాగల్గిద్ద మండల పరిధిలోని అవుదత్ఃపూర్ గ్రామ చెందిన అంబేడ్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై పండరి తమ్ముడు ధనరాజ్ కూతుర్లు నూతన వస్త్రధారణ కార్యక్రమంలో పాల్గొన్న అంబేడ్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీం, రాష్ట్ర కమిటీ సభ్యులు మొహమ్మద్ గౌస్ చిస్తీ, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి %ఢ% జిల్లా అధ్యక్షులు కృష్ణ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కుటుంబ సభ్యులు వచ్చిన వారికి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మైనోద్దీన్ ఖురేషి, అంబేడ్కర్ పూలే సేవ సమితి జిల్లా కార్యదర్శి అఖిల్,ఖేడ్ డివిజన్ అధ్యక్షులు నర్సింలు,న్యాల్ కల్ మండల అధ్యక్షులు నవీన్ కుమార్, శివానంద తదితరులు పాల్గొన్నారు.

# సింగూర్ ప్రాజెక్ట్ గేట్ ఓపెన్

**ఇన్ ఫ్లో 4336 క్యూసెక్కులు**

**అవుట్ ఫ్లో 8959 క్యూసెక్కులు**

**13%ూచీణూ%102: సింగూర్ ప్రాజెక్ట్ నుండి దిగువకు వెళ్ళుది**





సందేశం టైమ్స్:అందోల్ నియోజకవర్గ ఇంచార్జి 13ఆగస్టు: సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని సింగూర్ ప్రాజెక్ట్ కు బుదవారం ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలకు 4336 క్యూసెక్కుల వరద నీరు వస్తుది. ప్రాజెక్ట్ పూర్తి సామర్థ్యనికి దగ్గరగా ఉండడంతో 11వ నంబర్ గేట్ 1.5 మీటరు ఎత్తి 7694 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ద్వారా 1265 క్యూసెక్కుల నీళ్ళు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్ పూర్తి సామర్థ్యం 29.917 టీఎంసీలు కాగా ప్రస్తుతం 22.284 టీఎంసీల నీరు నిల్వ ఉందని ఇరిగేషన్ ఆఫీసర్లు తెలిపారు. మంజీరా నది పరివాహక ప్రాంతాల ప్రజలు, గొర్ల కాపరులు, చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు నది లోనికి వెళ్లరాదని అన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ఈ నెల 14 న సూర్యాపేట జిల్లావ్యాప్తంగా పాఠశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సందేశం టైమ్స్ జాతీయ తెలుగు దినపత్రిక సూర్యాపేట: 14/ఆగ/2025 గురువారం కూడా జిల్లాలో భారీ,అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని ,అందువల్ల జిల్లాలోని అన్ని పాఠశాలల యాజమాన్యాలు గురువారం పాఠశాలలకు సెలవు పాటించాలని ఆయన ఆదేశించారు. ఒకవేళ అలా కాదని ఎవరైనా యాజమాన్యాలు పాఠశాలలు నడిపించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జారీ చేసిన వారు జిల్లా పౌర సంబంధాల అధికారి, సూర్యాపేట

# నారాయణఖేడ్ డిపో కార్మికులను అభినందించిన ఆర్ టి సి ఎండి - సజ్జనార్




సందేశం టైమ్స్:నారాయణఖేడ్ నియోజకవర్గ ఇన్చార్జి 13 ఆగస్టు: ఈరోజు నారాయణఖేడ్ డిపో మేనేజర్ మల్లేశం మాట్లాడుతూ ఎండి సజ్జనార్ ఆదేశానుసారం రాఖీ పౌర్ణమి సందర్భంగా నారాయణఖేడ్ టు పటాన్చెరువు, లింగంపల్లి,సికింద్రాబాద్ వరకు స్పెషల్ గా బస్సులు తిరగడం, డ్రైవర్లు, కండక్టర్, సూపర్వైజర్లు,మెకానికులు అందరి కృషి వలన ఈ నాలుగు రోజుల్లో బాగా కష్టపడ్డందున మన డిపోకు ఆదాయం సమకూర్చినందున ఉద్యోగులకు ఎండి సజ్జనార్ ఆదేశానుసారం డిపో ఉద్యోగులందరికీ స్వీట్లు ఇవ్వడం జరిగినది. ప్రతి ఒక్క ఉద్యోగి కి మరి అలాగే మన బస్సులో ప్రయాణం చేసిన అక్క చెల్లెలకు,ప్రయాణికులకు,ధన్యవాదాలు తెలుపుతున్నాము.

## పోలీసులు చేస్తున్న సేవలు అభినందనీయం. ఆదిత్య స్కూల్ విద్యార్థులు.



స్థానిక కోదాడ పట్టణంలో ఉన్న ఆదిత్య స్కూల్ విద్యార్థిని విద్యార్థులు మరియు సిబ్బంది ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ప్రజలకు రక్షణగా ఉంటున్నటువంటి పోలీసులను, వారు చేస్తున్నటువంటి సేవలను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతల నేపథ్యంలో పోలీసులు చేస్తున్న సేవలను అభినందించారు. ఆగస్టు 15 న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కోదాడ పట్టణ సీఐ శివశంకర నాయక్ కు మరియు ఎస్ఐలు సుధీర్ కుమార్, హనుమాన్ నాయక్ లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య స్కూల్ కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ కొండపల్లి హైందవి తదితరులు పాల్గొన్నారు.

# NH161 హైవే పైన రోడ్డు ప్రమాదం

## ముగ్గురి పరిస్థితి విషమం





సందేశం టైమ్స్ : నారాయణఖేడ్ నియోజకవర్గ ఇంచార్జి 13 ఆగస్టు అల్లాదుర్గం మండల పరిధిలో చిల్వెర గ్రామం అండర్ బ్రిడ్జి దగ్గర ఆగి ఉన్న ఆటోను ఆర్ టి సి బస్సు ఢీ కొట్టడం వల్ల ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. స్థానికులు 108 అంబులెన్స్ కు కాల్ చేసి జోగిపేట ప్రభుత్వా ఆసుపత్రికి తరలించారు. అండర్ బ్రిడ్జి దగ్గర స్పీడ్ బ్రేకర్ లేకపోవడం వల్ల ప్రమాదాలు తరచు జరుగుతున్నాయని స్థానికులు ధర్నాకు దిగారు. పై అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

ప్రమాద అంచున ఉన్నా, పొంగిపొర్లుతున్న వాగులు వంకలను దాటడానికి ప్రయత్నించకూడదు..
జహీరాబాద్ సబ్-డివిజన్ పరిధిలో గల చెరువు, వాగులు, బ్రిడ్జ్ లను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఐఎఎస్, జిల్లా ఎస్పీ అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712656739 నంబర్ ను సంప్రదించండి. : జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.







సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 13ఆగస్టు సంగారెడ్డి జిల్లా: గత రెండు, మూడు రోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షాల దృష్ట్యా, రానున్న రెండు రోజులలో జిల్లాకు భారీ వర్ష సూచన ఉండటం, ఎగువ ప్రాంతాల నుండి వచ్చి చేరే వరద ప్రవాహం వలన చెరువులు, వాగులు, బ్రిడ్జ్ ల వద్ద పరిస్థితిని సమీక్షించడానికి జహీరాబాద్ సబ్-డివిషన్ పరిధిలో గల చెరువులు, బూచనెల్లి వాగు, నారింజ బ్రిడ్జ్, రాయిపల్లి బ్రిడ్జ్, జహారాసంఘం, న్యాలకల్, రాయికోడ్ మండలాలను సందర్శించిన జిల్లా ఎస్పీ గారు, అత్యవసర పరిస్థితులలో తీసుకోవలసిన చర్యల గురించి అధికారులకు సూచనలు చేశారు. ఈ వరదల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పురాతన ఇండ్లు, లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని అన్నారు.

ఆనకట్టలు ప్రమాద అంచున ఉన్నట్టు గుర్తిస్తే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలన్నారు. వరద ప్రవాహం పెరిగి, ఆనకట్టలు ప్రమాద స్థాయికి చేరకముందే, ముందస్తు చర్యలు వేగవంతం చేయవలసిందిగా సంభందిత ఇరిగేషన్ అధికారులకు సూచించడం జరిగింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జలాశయాలు చెరువులు, కుంటలు నిండు కుండలా మరే అవకాశం ఉందని, పొంగిపొర్లుతున్న వాగులు వంకలను చూడడానికి, దాటడానికి ప్రయత్నించకూడదన్నారు.

నిన్న రాయికోడ్ మండలం లోని యుసుఫ్ పూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి పిట్టవాగు దాటుతు ప్రమాదవశాత్తూ మృతి చెందాడని పిట్ట వాగును సందర్శించిన ఎస్పీ గారు. గ్రామ ప్రజలతో మాట్లాడుతూ.. వరద ప్రవాహం వచ్చే సమయంలో ఎవ్వరూ వాగును దాటాడానికి ప్రయత్నించకూడదని, సూచించారు.

అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656739 ను సంప్రదించవలసిందిగా సూచించారు.

ఈ సందర్శనలో ఎస్పీ గారు వెంబడి జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, టౌన్ ఇన్స్పెక్టర్ శివలింగం, రూరల్ ఇన్స్పెక్టర్ హనుమంతు, సబ్ డివిజన్ ఎస్ఐ లు తదితరులు ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి ఘన స్వాగతం..

## తునికి నల్ల పోచమ్మ దేవి ఆలయంలో పూజలు



సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి 13 ఆగస్టు : మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి హార్ట్ ఆపరేషన్, ఆరు నెలల విరామం తర్వాత స్వగ్రామానికి బుధవారం రావడంతో స్థానిక ప్రజా ప్రతినిధులు ,నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి తునికి కమాన్ పెద్ద జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి ఘన స్వాగతం పలికా. అనంతరం తునికి నల్ల పోచమ్మ కమాన్ నుంచి ఆలయ వద్దకు మూడు కిలోమీటర్ల వరకు కాన్వాయ్ తో ర్యాలీగా వెళ్లి ప్రత్యేక పూజలు అనంతరం టపాకాయలు కాల్చి స్వాగతం పలికారు. కౌడిపల్లిలోని పలు ఆలయాలను సందర్శించి మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి పూజలు చేసి సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, మహమ్మద్ నగర్ సొసైటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి,జిల్లా గౌడ జన హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్, ఆర్యవైశ్య సంఘం జిల్లా కోశాధికారి శ్రీనివాస్ గుప్తా, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షుడు సున్నం సతీష్, మండల , మాజీ నల్ల పోచమ్మ డైరెక్టర్ దొంతుల దుర్గయ్య, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ దొంతుల రాజు, దొంతుల శ్రీను, వీర గౌడ్ , కృష్ణ, సురేష్, యాదగిరి, బాబర్, కిరణ్ గౌడ్, బాలరాజ్, నాయకులు పుండరీకంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తూకంలో తేడా వస్తే చర్యలు తప్పవు



పలాసఆగస్టు13 (సందేశం టైమ్స్) తూకంలో తేడాలు వస్తే కఠినచర్యలు తప్పవని తూనికల కొలతలశాఖ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ పి.చిన్నమ్మ హెచ్చరించారు. పలాస–కాశీబుగ్గ జంట పట్టణాల్లో కిరాణా, చికెన్, మాంసం, చేపల షాపుల్లో అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మొత్తం 14 కేసులు నమోదు చేశారు. అసిస్టెంట్ కమిషనర్ చిన్నమ్మ మాట్లాడుతూ 'వినియోగదారులకు నాణ్యమైన సరకులతోపాటు తూకం సక్రమంగా ఉండాలి. జిల్లావ్యాప్తంగా నిరంతరంగా తనిఖీలు చేసి కేసులు నమోదు చేస్తాం. పలాస–కాశీబుగ్గలో ఎక్కువగా ఫిర్యాదులు అందుతున్నాయి. మూడు చేపల దుకాణాలు, ఆరు కిరాణాషాపులు, రెండు చికెన్ దుకాణాలు, ఒక్కో ఫ్రూట్‌షాపు, హార్డ్‌వేర్, ఫర్నీచర్ దుకాణాల్లో తనిఖీ చేశాం. తూకాల్లో తేడా రావడంతో కేసులు నమోదు చేశాం. కాటాలకు ఏటా ప్రభుత్వ ముద్రలు వేసుకోవాల'ని తెలిపారు. కాటా వర్కర్లు, సిబ్బంది కుమ్మక్కవుతున్నట్లు తమకు ఫిర్యాదులందుతున్నాయని, ఇకపై అవకతవకలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. దాడుల్లో శ్రీకాకుళం ఇన్‌స్పెక్టర్, పలాస ఇన్‌చార్జి ఎ.బలరామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# డెయిరీ ఫామ్‌షెడ్డు తగలబడి రెండు బర్రెలు దుడ్డెలు మృత్యువాత



సందేశం టైమ్స్ : సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి 13 ఆగస్టు : శివంపేట్ మండల కేంద్రంలోని బొజ్జ తాండలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బోజ్యా తాండాకు చెందిన బానోతు లక్ష్మణ్ అనే రైతు ఊరి బయట డెయిరీ ఫామ్ షెడ్డ వేసుకొని ఉపాధి పొందుతున్నాడు. బుధవారం రాత్రి సమయంలో ప్రమాదవశాత్తు షెడ్డుకు మంటలు అంటుకొని రెండు బర్రెలు, ఐదు దుడ్డెలు మంటలకు కాలి మృతి చెందాయి. షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయని, లేదా పక్కనే గడ్డివాముకు మంటలు అంటుకొని అగ్ని ప్రమాదం జరిగి ఉండవచ్చని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల క్రితమే మూడు లక్షల పదివేలు పెట్టి రెండు బర్రెలను కొనడం జరిగిందని బాధితులు వాపోయాడు. వీటి విలువ సుమారు రూ. 5 లక్షల వరకు ఉంటుందని ప్రభుత్వంఅధికారులు ఆర్థికంగా ఆదుకోవాలని బాధితుడు లక్ష్మణ్ కోరాడు. సంఘటన స్థలానికి మండల రెవెన్యూ అధికారి కమలాద్రి చారి ఆదేశాల మేరకు ఆర్ ఐ కిషన్ సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా చేశారు. అనంతరం ఆర్ఐ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం వచ్చే విధంగా ప్రయత్నం చేస్తాము అని అన్నారు.

# ఓ తల్లి ప్రేమ పాశం



%ఓబుళదేవరచెరువ ఆగస్టు13 (సందేశం టైమ్స్) పెళ్లయిన ఆరు నెలలకే భార్య పుట్టింటికి వెళ్లిపోవడంతో విష గుళికలు మింగి ఆత్మహత్యకు యత్నించాడు. వైద్యంతో అతడి ప్రాణాలు నిలబడ్డాయేగానీ మతిస్థిమితం కోల్పోయాడు. ఈ క్రమంలో కనిపించిన వారినల్లా దూషించడం, దాడికి ప్రయత్నిస్తుండటంతో ఆం దోళన చెందిన తల్లి.. దిక్కుతోచని పరిస్థితుల్లో కొడుకును సంకెళ్లతో బంధించి కాపాడుకుంటూ వస్తోం ది. వృద్ధాప్యంలో తనను చూసుకోవాల్సిన కొడుక్కి.. అన్నీ తానే అ యి.. వేళకు కడుపు నింపుతూ, మ లమూత్ర విసర్జనకు సాయ పడు తూ.. చంటి బిడ్డను చూసుకుంటున్నట్లు చూసుకుంటోంది. కటిక పేదరికంలో ఉన్న ఆమె.. తన కొడుకు వైద్యం కోసం దాతలు కరుణించాలని కన్నీళ్లతో వేడుకుంటోంది. శ్రీసత్యసాయి జిల్లా ఓబుళదేవరచెరువు మండలం ఉగ్గిరెడ్డిపల్లికి చెందిన సరోజమ్మ కొడుకు రమేషకు కర్ణాటకకు చెందిన గీతతో 8ఏళ్ల క్రితం క్రితం వివాహమైంది. ఆరు నెలలకే భార్య పుట్టింటికి వెళ్లిపోగా, విష గుళికలు మింగా డు. తల్లికి వచ్చే వృద్ధాప్య పింఛన్, రేషన్ బియ్యమే ఇప్పుడు వారికి ఆసరా. దాతలు ఆర్థిక సాయాన్ని 'గుత్తా సరోజమ్మ, ఆంధ్ర ప్రగతి బ్యాంకు, ఖాతా నంబరు: 91006229142, ఐఎఫ్ఎస్‌సీ కోడ్:ఏపీజీబీ0001045,'కు అందించవచ్చు. నేరుగా సంప్రదించేవారు 8897239340కు ఫోను చేయొచ్చు.

# బీవీఆర్ కళాకేంద్రం, ఆఫీసర్స్ క్లబ్ సరిహద్దు గోడ కూల్చివేత


## పోలీస్ బందోబస్త్ మధ్య కూల్చివేత..

## తాడేపల్లిగూడెంలో భారీ బందోబస్తుతో తొలగింపు



తాడేపల్లిగూడెంరూరల్,ఆగస్టు13 (సందేశం టైమ్స్) తాడేపల్లిగూడెం నడిబొ డ్డున ఉన్న కోర్టు ప్రాంగణం సరిహద్దులో ఉన్న బీవీఆర్ కళాకేంద్రం, ఆఫీసర్స్ క్లబ్‌లకు సంబంధించిన సరహద్దు గోడ ఉదయం పోలీసుల భారీ బందోబస్తుతో కూల్చి వేశారు. ప్రభుత్వ భూమిలో గతంలో నిర్మించిన ఆఫీసర్స్ క్లబ్, బీవీఆర్ కళా కేంద్రం నిర్మాణం చేయగా జిల్లా కోర్టు ప్రాంగణానికి దారికోసం కోర్టు అధికారులు ప్రభుత్వానికి విన్నవించారు. ఆ భవనాలు తొలగిస్తే కోర్టు ప్రాంగణానికి దారి లభిస్తుందని ఆ భవనాలు ఖాళీ చేయాలని సంబంధిత నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. బీవీఆర్ కళాకేంద్ర నిర్వాహకులు, కళాకారులు.. భవనాలు కూల్చొద్దని ప్రతిఘటించారు. దీనిలో భాగంగా మునిసిపల్ కమిషనర్ కలెక్టర్ ఆదేశాల మేరకు కమిషనర్ ఏసుబాబు, తహసీల్దార్ ఎం.సునీల్‌కుమార్ పర్యవేక్షణలో గోడ కూల్చివేశారు. దారికి అడ్డుగా ఉన్న చెట్టు, ఆఫీసర్స్ క్లబ్ కొంతభాగాన్ని ఎక్స్‌కవేటర్ల సాయంతో తొలగించారు. ఇరుకు సందులా ఉన్నకోర్టు ప్రాంగ ణానికి వెడల్పయిన మార్గం ఏర్పాటు చేయనున్నారు. మరోవైపు దశాబ్దా లుగా కళలకు వేదిక అయిన బీవీఆర్ కళాకేంద్రం మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందా ? అని కళాకారులు, కళా ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. ఉదయం ఆరు నుంచి పది గంటల వరకు మునిసిపల్, రెవెన్యూ అధికారుల పర్యవేక్షణలో ఈ కూల్చివేత కొనసాగింది. ఆ సమయంలో తాడేపల్లిగూడెం, తణుకు సర్కిల్ నుంచి భారీగా పోలీసులు మోహరించారు. వాహనాల రాకపోకలు లేకుండా దారి మళ్లించారు. సీఐలు ఆదిప్రసాద్, రవికుమార్, ఎస్ఐలు పాల్గొన్నారు.

# గుంటూరులో కుండపోత



గుంటూరు జిల్లా ప్రతినిధి ఆగస్టు13 (సందేశం టైమ్స్): బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి కారణంగా గురటూరు, పల్నాడు జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. సాయంత్రం నుంచి రాత్రి పొద్దుపోయే వరకు జిల్లాలోని పలు ప్రాంతాల్లో కుండపోతగా, పలు ప్రాంతాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. బుధవారం అల్పపీడనం పూర్తి స్థాయిలో ఏర్పడితే రానున్న నాలుగు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. బుధవారం నుంచి శుక్రవారం వరకు రెండు జిల్లాల్లోనూ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో వరద ప్రభావం కూడా పెరిగే అవకాశం ఉంది. రాత్రి సాగర్ జలాశయానికి 1.86 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో పులిచింతల, ప్రకాశం బ్యారేజికి వరద పోటు పెరుగుతోంది. బుధవారం ఉదయానికి ప్రకాశం బ్యారేజికి రెండు లక్షల క్యూసెక్కుల నీరు చేరవచ్చునని తెలుస్తోంది. మంగళవారం రాత్రి 7 గంటలకు లక్ష క్యూసెక్కులు వస్తుండగా వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువకు విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి భారీ వరద వస్తుండటంతో కృష్ణాతీరానికి బుధవారం నుంచి వరద పెరిగే అవకాశం ఉందని తెలిసింది. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో పులిచింతలకు కూడా వరద మరింత పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే సాగర్, పులిచింతల జలాశయాలు పూర్తిగా నిండాయి. దీంతో వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువకు విడుదల చేస్తుండటంతో కృష్ణాతీరానికి ముంపు సమస్య పొంచి ఉంది. ప్రకాశం బ్యారేజికి పులిచింతలలో పాటు ఖమ్మం, కృష్ణా జిల్లాల నుంచి కూడా వరద ప్రవాహం వచ్చి కలుస్తోంది. మరో వైపు వర్షాల వల్ల రహదారులు దెబ్బతింటున్నాయి. గుంటూరులో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. డొంకరోడ్డు, కంకరగుంట అండర్ పాస్ వద్ద వర్షం నీరు చేరి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. రాత్రి వేళ భారీ వర్షం కురవడం, వాహనాల మళ్లింపులతో వాహనదారులు పలు సమస్యలు ఎదుర్కొన్నారు. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. గుంటూరులోని పలు కాలనీల్లోకి వర్షం నీరు చేరింది. స్థానికులు రాకపోకలకు ఆటంకాలు ఏర్పడ్డాయి. వర్షాలతో వ్యవసాయ పనులకు ఆటంకం ఏర్పడుతోంది. గత రెండు మూడు రోజుల్లో విత్తనాలు నాటిన ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిస్తే ప్రాథమిక దశలోనే పైర్లకు నష్టం ఏర్పడుతుంది. దీంతో పలు ప్రాంతాల్లో మళ్లీ విత్తనాలు నాటాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇప్పటి వరకు ఈ ఏడాది వర్షాలు ఆశాజనకంగా ఉండటం వల్ల ఖరీఫ్ సాగు మెరుగ్గా ఉంటుందని రైతులు ఆశిస్తున్నారు. గుంటూరు జిల్లాలో జూన్‌లో 97.1 మిల్లీ మీటర్ల వర్షం కురవాల్సి ఉండగా 65.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

# అవయవ దానంపై అవగాహన పెంచుకోవాలి

## కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేయించుకున్న రోగితో సూపరింటెండెంట్, వైద్యులు

## 22 ఏళ్ల యువకుడికి కిడ్నీ మార్పిడి ఆపరేషన్

## జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కే.వెంకటేశ్వర్లు



కర్నూలు హాస్పిటల్,ఆగస్టు13 (సందేశం టైమ్స్): ప్రజలు అవయ వదానంపై అవగాహన పెంచుకోవాలని, మరణం అనంతరం 6, 7 మందికి ప్రాణదానం చేయవచ్చని కర్నూలు జీజీహెచ్ సూపరింటెం డెంట్ డాక్టర్ కే.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆయన తన చాంబరులో విలేకరుల సమావేశం నిర్వహించారు. దేవనకొండ మండలం కరివేముల గ్రామానికి చెందిన 22 ఏళ్ల గుర్రం గిరిధర్‌కు కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో కిడ్నీ మార్పిడి ఆపరేషన్‌ను నెఫ్రాలజీ, యురాలజీ వైద్యులు విజయవంతంగా నిర్వహించారన్నారు. నంద్యాల జిల్లా పాములపాడు మండలం కొత్తబనకచర్ల గ్రామానికి చెందిన ఓ యువకుడు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి జూలై 9వ తేదీ కర్నూలు మెడికవర్ హాస్పిటల్‌లో చేరగా 16వ తేదీన బ్రెయిన్ డెడ్ అయ్యాడని వివరించారు. బ్రెయిన్ డెడ్ అయిన రోగికి జీవన్‌ధాన్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న దేవనకొండ మండలం కరివే ములకి చెందిన 22 ఏళ్ల గుర్రం గిరిధర్‌కు అదే నెల కర్నూలు జీజీహె చ్‌లో అడ్మిషన్ చేయించుకుని 17వ తేదీ కిడ్నీ మార్పిడిని వైద్యులు నిర్వహించారు. యురాలజీ హెచ్‌వోడీ డా.ముత్యాశ్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.బాలరవితేజ, నెఫ్రాలజీ హెచ్‌వోడీ డా.అనంతరావు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా.వెంకట పక్కిరెడ్డి, డా.శ్రీధర్‌శర్మ అనస్థీషియా హెచ్‌వోడీ డా.విశాల ఆధ్వర్యంలో ఆపరేషన్ చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ బోధనా సుపత్రుల్లోనే మొట్టమొదటిసారిగా కర్నూలు జీజీహెచ్‌లో ఐదు కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు నిర్వహించారని, వైద్యారోగ్య శాఖ మంత్రి నుంచి ప్రశంసలు అందినట్లు ఆయన తెలిపారు.

# భారీగా గంజాయి దహనం

## స్వాధీనం చేసుకున్న గంజాయి నిల్వలతో పోలీసులు

గుంటూరు జిల్లా ప్రతినిధిఆగస్టు13 (సందేశం టైమ్స్) జిల్లాలో కొన్ని నెలల కాలంలో స్వాధీనం చేసుకున్న గంజాయిని జిందాల్ ప్లాంట్ సహకారంతో తగులబెట్టినట్టు గుంటూరు జిల్లా ఎస్పి సతీష్ కుమార్ తెలిపారు. గుంటూరులోని పోలీసు కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈగల్ సెల్ ఎస్పి నగేష్ కుమార్ గంజాయి దహన ప్రక్రియను చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా 2016 నుండి 2024 సంవత్సరం వరకు 17 పోలీస్ స్టేషన్లలో నమోదైన 113 కేసుల్లో 1868 కేజీల గంజాయి (ఆకు), 2.233 లీటర్ల గంజాయి (ద్రవము), మరో 23 గ్రాముల ఎండిఎంఎ, ఇతర సింథటిక్ మాదక ద్రవ్యాలను నల్లపాడు పోలీస్ పరిధిలోని ఓబులనాయుడు గ్రామ సమీపాన గల జిందాల్ వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్‌లో దహనం చేశామన్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 44 కేసులు నమోదు చేశామన్నారు. 143.96 కిలోల పొడి గంజాయి, 1.172 లీటర్ల ద్రవ



గంజాయి, 500 గ్రాముల హైడ్రో గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలను తక్కువ పరిమాణంలో స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ కేసుల్లో మొత్తం 219 మంది నిందితులుగా ఉండగా 173 మందిని అరెస్టు చేశామని, నిందితుల్లో ఎక్కువ మంది 14-40 ఏళ్ల వారని, వీరిలో 107 మంది 25 ఏళ్ల కంటే తక్కువ వయస్సు గలవారని వివరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పి రవికుమార్, డిఎస్పి శివాజీ రాజు, సిఐలు రాజశేఖర్‌రెడ్డి, విక్టర్, శ్రీనివాసరావు, వంశీధర్, రామానాయక్, నారాయణ స్వామి పాల్గొన్నారు.

# శ్రీశైలానికి బస్సుల కొరత

మార్కాపురం ఆగస్టు13 (సందేశం టైమ్స్) శ్రావణ మాసం కావడంతో శ్రీశైల పుణ్యక్షేత్రానికి యాత్రికుల తాకిడి అధికంగా ఉంటుంది. పౌర్ణమి, శనివారం, ఆదివారం రోజుల్లో అధికంగా ప్రయాణిస్తుంటారు. కర్నాటక, మహారాష్ట్రల నుంచి యాత్రికులు రైలు మార్గం ద్వారా మార్కాపురం చేరుకుంటారు. ఇక్కడ నుంచి బస్సు మార్గంలో శ్రీశైలం చేరుకుంటారు. ఇటీవల కాలంలో ప్రయాణికులు బాగా పెరిగారు. తగినన్ని ఆర్‌టిసి బస్సులు మార్కాపురం డిపోలో లేవు. 91 సర్వీసులతో డిపో నిర్వహణలో ఉంది. ఇక్కడ చాలా పల్లెలకు బస్సుల కొరత కారణంగా నడపడం లేదు. యాత్రికులు అధికంగా ఉన్న సమయంలో కొన్ని రూట్లలో ఆకస్మాత్తుగా బస్సులను రద్దు చేసి శ్రీశైలానికి నడుపుతుంటారు. మార్కాపురం డిపో ఆదాయంలో అధిక భాగం శ్రీశైలం రూట్లో రావడం విశేషం. తరచూ ఆర్‌టిసి బస్సులు అందుబాటులో లేక యాత్రికులు ఆందోళనకు దిగుతుంటారు. అసహనానికి గురవుతుంటారు. తాజాగా మంగళవారం కూడా యాత్రికులు మార్కాపురంలోని



ఆర్‌టిసి బస్టాండుకు చేరుకున్నారు. ఒక్కసారిగా వందలాదిగా తరలివచ్చారు. ఆర్‌టిసి బస్టాండులో సరిపడేలా బస్సులు లేవు. బస్సు వచ్చిందంటే ఎక్కేందుకు కుస్తీ పట్టాలి. నిత్యం ఐదు లేదా ఆరు బస్సులను ప్రత్యేకంగా శ్రీశైలానికి నడిపితే కొంతమేర ప్రయాణికులకు సౌకర్యంగా ఉండేది. బస్సుల కొరత కారణంగా శ్రీశైలానికి అధికంగా కేటాయించలేకున్నారు. బస్సుల కొరత కారణంగా ప్రయివేటు వ్యక్తులకు చెందిన కార్లు, జీపులు ఒక్కో మనిషికి రూ.500 చొప్పున వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

# సాగర్‌కు భారీగా వరద



విజయపురిసౌత్ ఆగస్టు13 (సందేశం టైమ్స్): నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 1,86,258 లక్షల క్యూసెక్కుల వరదనీరు చేరుతుండటంతో సాగర్ 18 క్రస్టు గేట్లను తెరచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రాజెక్టు ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 28,420 క్యూసెక్కుల నీరు, కుడి కాల్వకు 7086 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 3788 క్యూసెక్కులు, ఎస్ఎల్బీసీకి 1800 క్యూసెక్కులు, మొత్తం అవుట్ ఫ్లోగా 1,86,258 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు ఉండగా ప్రస్తుతం 589.50 అడుగుల వద్ద నీరుంది. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు ఉండగా ప్రస్తుతం 310.5510 టీఎంసీల వద్ద కొనసాగుతోంది.ప్రజాశక్తి %-% రెంటచింతల : మండలంలోని సత్రశాల వద్ద కృష్ణా నదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టైల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టు నుంచి దిగువన ఉన్న పులిచింతలకు 1,61,661 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఎస్ఇ కె.వెంకటరమణ తెలిపారు. ప్రాజెక్టుకు చెందిన 12 రేడియల్ క్రస్ట్ గేట్లను 2.5 మీటర్ల మీద ఎత్తి 1,53,756 క్యూసెక్కులు, రెండు యూనిట్ల ద్వారా విద్యుత్తు తయారైన తర్వాత 7905 క్యూసెక్కుల నీరు మొత్తంగా 1,61,661 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నాన్నారు. ఎగువన ఉన్న నాగార్జున సాగర్ నుంచి 1,73,528 క్యూసెక్కుల నీరు వస్తోంది. రిజర్వాయర్లో 75.41 మీటర్ల మేర నీరుండగా ఇది 7.018 టీఎంసీలకు సమానం.

# డ్రోన్ ద్వారా చిన్నారి ఆచూకి




సత్తెనపల్లి ఆగస్టు13 (సందేశం టైమ్స్)తప్పిపోయిన మూడేళ్ల పాపను గంటలోపు పోలీసులు గంటలో కుటుంబం వద్దకు చేర్చారు. దీనిపై వివరాలను స్థానిక పట్టణ పోలీస్‌స్టేషన్‌లో డిఎస్‌పి ఎం.హనుమంతరావు వెల్లడించారు. మధ్యాహ్నం రెండున్నర గంటలప్పుడు పట్టణంలోని నాగన్నకుంటలో దేవర గురవయ్య కుమార్తె మూడేళ్ల నీలిమ ఆడుకుంటూ పక్కనున్న 20వ వార్డులోకి వెళ్లిపోయింది. కొద్దిసేపటికి ఆ పాపకు ఏమీ తెలియక ఏడుస్తుండడంతో స్థానికులు ఆ వార్డులోని అంగన్వాడి సెంటర్‌కు పంపించారు. ఇంతలో పాప తల్లిదండ్రులు తమ బిడ్డ కనిపించడం లేదని ఆందోళనకు గురై హుటాహుటిన పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పట్టణ సిఐ ఎన్.నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు మూడు బృందాలుగా డ్రోన్ ద్వారా పట్టణం మొత్తం జల్లెడ పట్టారు. అంగన్వాడి కేంద్రం వద్ద పాప ఉన్నట్లు గుర్తించి అక్కడికెళ్లి పాపను తీసుకుని తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో చిన్నపిల్లలను అపహరించుకుపోయి దేవాలయాల వద్ద భిక్షాటన, ఇతర కార్యక్రమాలకు వాడుతున్నారని, చిన్న పిల్లల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# సెప్టెంబర్ నుంచి క్యాన్సర్ సర్వే

ఆగస్టు13 (సందేశం టైమ్స్):రాజమహేంద్రవరం ప్రతినిధిసెప్టెంబర్ నుంచి కొత్తగా క్యాన్సర్ సర్వే నిర్వహించనున్నట్టు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రి తల్లీ పిల్లల ఆరోగ్య కేంద్రంలో రెండు, మూడో అంతస్తులను కలెక్టర్ పి.ప్రశాంతి, ఎంఎల్సి సోము వీర్రాజు, ఎంఎల్ఏ ఆదిరెడ్డి శ్రీనివాస్, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బత్తుల బలరామకృష్ణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ వంటి వాటిని గుర్తించేందుకు వచ్చే నెల నుంచి కొత్తగా ఎన్సిడి 3 సర్వే నిర్వహించనున్నట్టు తెలిపారు. ఆరోగ్య రంగాన్ని పటిష్ఠ పరచడానికి కూటమి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని, ఆ చర్యలు నేడు సత్ఫలితాలు ఇస్తున్నాయని తెలిపారు. రాజమహేంద్రవరం ఆసుపత్రిలో ఒపి కౌంటర్లను నాలుగు నుంచి 22కు పెంచామని, వీల్‌ఛైర్స్ ఏర్పాటు చేశామని, మరుగుదొడ్ల నిర్వహణ మెరుగు పరిచామని తెలిపారు. ప్రస్తుతం ప్రారంభించిన రెండు, మూడు అంతస్తుల పిల్లల ఆరోగ్య సంరక్షణకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అనంతరం మంత్రి ప్రతి గదినీ తిరిగి పరిశీలించారు. రోగులు, వైద్యులతో మాట్లాడి వారి ఇబ్బందులు, అవసరాలు తెలుసుకున్నారు. రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, వైద్య విద్య సంచాలకులు డాక్టర్ వెంకటేష్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.రాజశేఖర్ కెనడీ, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.సౌభాగ్యలక్ష్మి పాల్గొన్నారు.ప్రభుత్వాస్పత్రి వద్ద కార్పొరేట్ ఆసుపత్రి హవావైద్య రంగంలో కార్పొరేట్ హవా కొనసాగుతోంది. నగరంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ప్రసూతి విభాగ భవన అంతస్తులను మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రితో పాటు కలెక్టర్, ఎంఎల్ఏలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి, కలెక్టర్‌కు స్వాగతం పలుకుతూ బొల్లినేని కిమ్స్ ఆసుపత్రి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేసింది. ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట ఇప్పటికే పలు ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రుల హోర్డింగులు దర్శనమిస్తున్నాయి. తాజాగా మరో అడుగు ముందుకేసి ప్రజా ప్రతినిధులకు స్వాగతం పలుకుతూ భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం విమర్శలకు దారి తీసింది.

# సిహెచ్‌సిలో అరుదైన శస్త్రచికిత్స



ఆగస్టు13 (సందేశం టైమ్స్)స్థానిక సిహెచ్‌సిలో అరుదైన శస్త్రచికిత్స జరిగింది. జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు బాలురు గొర్రెల మావుళ్లు అబ్బాయి, గొర్రెల సాత్విక్ మేడ మీద ఆడుకొంటున్నారు. వీరిలో గొర్రెల సాత్విక్ కాలు జారీ స్లాబు ఊస మీద పడిపోయాడు. ఆ ఊస కుడి మర్మావయువంలోకి చొచ్చుకుపోవడంతో తీవ్ర గాయం అయింది. వెంటనే కుటుంబీకులు గండేపల్లి మండలం నీలాద్రిరావుపేటలో ఉన్న సిహెచ్‌కి ఆ బాలుడిని తరలించారు. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ టి.ప్రణీత్, డాక్టర్ పి.వినూష ఆ బాలుడి మర్మావయువాన్ని తొలగించకుండా అరుదైన శస్త్ర చికిత్స చేశారు. పొట్టభాగం వరకు ఉన్న ఇన్ఫెక్షన్‌ను తొలిగించి ఆ బాలుడిని ప్రాణాపాయం నుంచి కాపాడారు. ఈ సందర్భంగా కుటుంబీకులు ఆసుపత్రి వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆటో డ్రైవర్స్‌కి భద్రత కల్పించాలి'




ఆగస్టు13 (సందేశం టైమ్స్)ఆటో డ్రైవర్స్‌కి జీవిత భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషబాబ్జీ, స్మార్ట్ సిటీ ప్యాసింజర్ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నురుకుర్తి సూర్యప్రకాశరావు డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు నాయకత్వంలో వివిధ ఆటో స్టాండ్‌లకు చెందిన ఆటో డ్రైవర్స్ స్థానిక బాలాజీ చెరువు సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకూ భారీ ప్రదర్శన నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో లకు ముఖ్య ప్రయాణీకులు మహిళలే అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా కొత్త విధానం తీసుకుని వచ్చేటప్పుడు దాని ప్రభావం ఎలా ఉంటుందో ముందుగానే ఆలోచించాలన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని స్వాగతిస్తున్నామన్నారు. అయితే ఆటో డ్రైవర్స్ జీవనానికి భద్రత కల్పిం చాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అన్నారు. ఆటోకు ఇంధనం వేయించి నెలకు రూ.26 వేలు చెల్లిస్తే ప్రభుత్వ నిబంధనలకు లోబడి రోజుకు 8 గంటలు పాటు మహిళలను తమ గమ్యస్థానాలకు ఉచితంగా చేర్చడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మహిళల ఉచిత ప్రయాణంలో ఆటో డ్రైవర్స్‌ని కూడా భాగస్వాములను చేయాలని కోరారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్, నగర ప్యాసింజర్ ఆటో యూనియన్ నాయకులు తాతపూడి మూర్తి మాట్లాడుతూ రాపిడో వల్ల ఆటో డ్రైవర్స్ నష్టపో తున్నారని, ప్రభుత్వం వారే ఒక యాప్ ఏర్పాటు చేయాలన్నారు. ఆటో ఇన్సూరెన్స్, ఫిట్ నెస్ చలనా ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో ఆర్థిక సాయం అందించాలన్నారు. అనంతరం డిఆర్ఒ జె.వెంకట్రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు నక్కా కృష్ణ, కొయ్యా రాజు, పెంకే చంద్రరావు, చెక్కల దుర్గాప్రసాద్, ఎం.అప్పారావు, కె.నాగేశ్వరరావు, కోండ్ర శ్రీను, ముత్యాలు, భాషా, సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ, కో కన్వీనర్ పలివెల వీరబాబు, జిల్లా కమిటీ సభ్యుడు మేడిశెట్టి వెంకటరమణ పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లాలో అద్భుతం..

## నుదుటిపై మూడు నామాలతో ఆవుదూడ జననం

చౌడేపల్లె, ఆగస్టు13 (సందేశం టైమ్స్):నుదుటిపై మూడు నామాలతో జన్మించిన ఆవుదూడను చూసి అంతా ఆశ్చర్యపోయారు. చౌడేపల్లె మండలం గడంవారిపల్లె పంచాయతీ పెద్దకంపల్లెకు (యల్లంపల్లె) చెందిన రవినాయుడుకి సంబంధించిన పశువులకు గత ఏడాది లంపిస్కిన్ వ్యాధి సోకడంతో నయమైతే ఓ దూడను టీటీడీ గోశాలకు ఇస్తానని మొక్కుకున్నాడు. ఆవులకు వ్యాధి నయమైనా పనుల వత్తిడిలో మొక్కు వాయిదా వేస్తూ వచ్చాడు. రెండు రోజుల క్రితం ఓ ఆవు ఒక పేయదూడకు జన్మనిచ్చింది. ఆ దూడకు నుదుటిపై తెల్లరంగులో మూడు నామాలుండటం చూసి స్వామి మొక్కును గుర్తు చేస్తున్నారని రవినాయుడికి అన్పించింది. దీంతో గతంలో



గోశాలకు ఇద్దామనుకున్న దూడతో పాటు నామాలతో పుట్టిన దూడను కూడా టీటీడీకి ఇవ్వాలని నిర్ణయించుకున్నాడు.

# బెట్టింగ్ యాప్ సంస్థల్లో ఈడీ సోదాలు

హైదరాబాద్, ఆగస్టు13 (సందేశం టైమ్స్) దేశవ్యాప్తంగా ఉన్న పలు బెట్టింగ్ యాప్ సంస్థల కార్యాలయాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులు ఏకకాలంలో తనిఖీలు జరిపారు. ఈ సంస్థలు అంతర్జాతీయ స్పోర్ట్స్, బెట్టింగ్ సంస్థ 'పరిమ్యాచ్' పేరిట అక్రమంగా బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు ఈడీ గుర్తించింది. హైదరాబాద్, ముంబై, ఢిల్లీ, జైపూర్, మదురై, సూరత్ తదితర 15 ప్రాంతాల్లో ఈడీ ముంబై జోనల్ యూనిట్ అధికారులు సోదాలు నిర్వహించారు.ముంబై సైబర్‌క్రైమ్స్ పోలీసస్టేషన్‌లో 2024లో నమోదైన ఎఫ్ఐఆర్ మేరకు మనీ లాండరింగ్ నిరోధక చట్టం(పీఎంఎల్ఏ) కింద తనిఖీలు చేపట్టినట్లు అధికారులు వివరించారు. ఈ అక్రమాల్లో దాదాపు రూ.2000 కోట్ల లావాదేవీలు చోటుచేసుకున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని సమాచారం.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం హైదరాబాద్ యువతి దుర్మరణం



%దుండిగల్, సిద్దిపేట రూరల్, ఆగస్టు13 (సందేశం టైమ్స్) ఉన్నత విద్య కోసం హైదరాబాద్ నుంచి అమెరికా వెళ్లిన ఓ యువతి అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించింది. సిద్దిపేట జిల్లా రావురూకలకు చెందిన లక్కర్సు శ్రీనివాస్ వర్మ, హేమలత దంపతులకు శ్రీజవర్మ(23), శ్రియ వర్మ కుమార్తెలున్నారు. 16 ఏళ్ల క్రితం హైదరాబాద్ వచ్చిన ఈ కుటుంబం గండిమైసమ్మలోని బాలాజీనగర్‌లో ప్రస్తుతం నివాసముంటోంది. శ్రీనివాస్ బోరంపేటలోని ఓక్రిడ్జ్ పాఠశాలలో ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌చార్జిగా పనిచేస్తుండగా హేమలత ఓ ప్రైవేటు సంస్థలో పని చేస్తున్నారు. ఇక, దుండిగల్‌లోని ఏరోనాటికల్ కళాశాలలో ఇంజనీరింగ్ పూర్తి చేసిన శ్రీజ వర్మ ఎంఎస్ చదివేందుకు మూడేళ్ల క్రితం అమెరికా వెళ్లారు. అక్కడ చదువు పూర్తి చేసుకున్న శ్రీజ.. ప్రస్తుతం ఉద్యోగ ప్రయత్నంలో ఉన్నారు.

స్నేహితులతో కలిసి షికాగోలో నివాసముంటున్న శ్రీజ వర్మ.. రాత్రి తొమ్మిది గంటలప్పుడు(అమెరికా కాలమాన ప్రకారం) స్నేహితురాలితో కలిసి రెస్టారెంట్‌కు నడిచి వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన ఓ ట్రక్కు ఢీకొనడంతో ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఎప్పట్లాగే శ్రీనివాస్ వర్మ.. ఉదయం శ్రీజకు ఫోన్ చేయగా ఆమె స్పందించలేదు. దీంతో శ్రీజ స్నేహితులకు ఫోన్ చేయగా కుమార్తె మరణవార్త తెలిసింది. కూతురి హఠాన్మరణంతో శ్రీనివాస్ వర్మ దంపతులు తీవ్ర శోకంలో మునిగిపోయారు. కాగా, శ్రీజ వర్మ మృతదేహాన్ని స్వదేశానికి రప్పించేందుకు సాయం చేయాలని శ్రీనివాస్ వర్మ దంపతులు రాష్ట్ర ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచాలి



హైదరాబాద్, ఆగస్టు13 (సందేశం టైమ్స్) రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పెన్షన్‌ను రూ.4 వేల నుంచి రూ.6 వేలకు పెంచే బాధ్యత తాను తీసుకుంటానని, అలా చేయకపోతే చైర్మన్ పదవికి, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తానని రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య తెలిపారు. స్థానిక సంస్థల్లో వికలాంగుల రిజర్వేషన్ల సాధన కమిటీ ఆధ్వర్యంలో సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన రాష్ట్ర సదస్సులో ఆయన మాట్లాడారు. సీఎం రేవంతత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుల అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. 4.83 లక్షల మందికి రూ.200 కోట్ల పెన్షన్ ఇస్తోందని, కేంద్రం ఇవ్వాల్సిన పెన్షన్ విషయంలో మోసం చేస్తోందని ఆరోపించారు. వికలాంగుల పెన్షన్‌ను కేంద్రం రూ.300 నుంచి రూ.3 వేలకు పెంచే బాధ్యత బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు తీసుకోవాలని, లేకపోతే ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాజకీయంగా ఎదగడం కోసం చివరికి వికలాంగులను కూడా వాడుకుంటోందని ఆరోపించారు. రాంచందర్‌రావు, కవిత వికలాంగుల సంక్షేమంపై బహిరంగ చర్చకు రావాలని వీరయ్య సవాల్ విసిరారు.

# భూగర్భ జలాల్లో భారీగా ఫ్లోరైడ్



%హైదరాబాద్,ఆగస్టు13 (సందేశం టైమ్స్) రాష్ట్రవ్యాప్తంగా భూగర్భ జలాల్లో ఫ్లోరైడ్ సాంద్రత భారీగా పెరిగిపోయింది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన వార్షిక భూగర్భ జలాల నివేదిక-2024లో ఈ విషయం వెల్లడైంది. భూగర్భ జలాలను విపరీతంగా తోడేయడం కూడా ఫ్లోరైడ్ పెరగడానికి కారణమని పేర్కొంది. దేశంలోని మొత్తం 722 జిల్లాలకు గాను 263 జిల్లాల్లో భూగర్భ జలాల్లో పరిమితికి మించి ఫ్లోరైడ్ సాంద్రత ఉన్నట్లు వెల్లడించింది. భూగర్భ జలాల్లో ఫ్లోరైడ్ గాఢత 1.5ఎంజీ/ఎల్‌కు మించరాదు. అయితే భూగర్భ జలాల్లో ఫ్లోరైడ్ గాఢత ఎక్కువగా ఉన్న జిల్లాలు 2017లో దేశవ్యాప్తంగా 207 ఉండగా.. 2023 నాటికి ఆ సంఖ్య 263కు పెరిగిందని వివరించింది. తెలంగాణలోని 33 జిల్లాలకు గాను 28 జిల్లాల్లో ఫ్లోరైడ్ గాఢత ఎక్కువగా ఉన్నట్లు తెలిపింది.భూగర్భ జలాల్లో ఫ్లోరైడ్ గాఢత పెరగడానికి విపరీతంగా బోరు బావులను తవ్వడం కూడా కారణమని తెలంగాణ భూగర్భ జల విభాగం డైరెక్టర్ కె.లక్ష్మా తెలిపారు. పశ్చిమ, దక్షిణ భారత రాష్ట్రాల్లో భూగర్భ జలాలను భారీగా తోడేస్తున్నారని.. ఫ్లోరైడ్ పెరగడానికి ఇదో కారణమని భూగర్భ జల నివేదికలోనూ వెల్లడించింది. రాజస్థాన్ (43.17%), హరియాణా (23.66%), కర్ణాటక (17.68%), తెలంగాణ (17.87%), గుజరాత్ (13.92%), పంజాబ్ (13.77%), ఆంధ్రప్రదేశ్ (11.31%) రాష్ట్రాల్లో ఫ్లోరైడ్ ప్రభావం చాలా ఎక్కువగా ఉందని వివరించింది. అయితే వర్షాకాలం ముందు కంటే తర్వాత భూగర్భ జలాల్లో ఫ్లోరైడ్ శాతం కొంత మేరకు తగ్గుతోందని తెలిపింది. 2023లో వర్షాకాలానికి ముందు దేశంలోని వివిధ జిల్లాల్లో 9.14 శాతం ఫ్లోరైడ్ ఉండగా.. వర్షాకాలం తర్వాత 7.74 శాతానికి తగ్గిందని నివేదిక వెల్లడించింది. తెలంగాణలో సేకరించిన నమూనాల్లో ఇది 20 శాతం, 15.49 శాతంగా ఉన్నట్లు తెలిపింది.

# లిక్కర్ లారీ బోల్తా.. రూ. 25 లక్షల విలువ చేసే బీర్లు నేలపాలు..!



భీమదేవరపల్లిఆగస్టు13 (సందేశం టైమ్స్) సిద్దిపేట హనుమకొండ ప్రధాన రహదారిపై కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాల సమీపంలో బుధవారం వేకువజామున కల్వర్టును ఢీకొన్న సంఘటనలో లిక్కర్ లారీ బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్ బాలు దాస్, క్లీనర్ నరేష్ క్షేమంగా బయటపడ్డారు. సంగారెడ్డి నుండి హనుమకొండ డిపో -1కు పెట్టెలతో కూడిన బీర్లను లారీలో తరలిస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. లారీ డ్రైవర్ బాలుదాస్ నిద్రమత్తులో వాహనం నడపటం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని వాహనదారులు, ఎక్సైజ్ పోలీసులు భావిస్తున్నారు. లారీలో ఉన్న లిక్కర్ బాటిల్స్ విలువ రూ. 25 లక్షలు ఉంటుందని అంచనా. లిక్కర్ బాటిల్స్ అపహరణకు గురికాకుండా ఎక్సైజ్ సీఐ చంద్రమోహన్, ఎస్సై తిరుపతి, సిబ్బంది ఖలీల్, లాల, రవీందర్, ముల్కనూరు పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# నగరంలో.. మరో మూడు బస్‌డిపోలు





హైదరాబాద్ ఆగస్టు13 (సందేశం టైమ్స్) కొత్త బస్‌డిపోల ఏర్పాటుపై గ్రేటర్ ఆర్టీసి ప్రత్యేక దృష్టి సారించింది. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ కారణంగా శివారు ప్రాంతాల్లో కొత్తగా మూడు, నాలుగు బస్ డిపోల ఏర్పాటు దిశగా ప్రణాళికలు సిద్ధం చేసింది. డిపోల నిమిత్తం రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో ఆర్టీసీకి స్థలాలు కేటాయించాలంటూ ఉన్నతాధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు.గ్రేటర్‌జోన్ పరిధిలో ప్రస్తుతం 25 బస్ డిపోలుండగా 3,043 బస్సులు నడుస్తున్నాయి. ఒక్కో డిపోలో 120 నుంచి 130 వరకు బస్సులు ఉండటం, ఈ ఏడాది చివరి నాటికి మరో 300 పైగా కొత్త బస్సులు వచ్చే అవకాశాలుండటంతో డిసెంబర్ నాటికి కొత్త డిపోలు ఏర్పాటు చేసుకోవాలని ఆర్టీసీ భావిస్తోంది. ఓఆర్ఆర్ చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలిస్తోంది. ట్రాఫిక్ కారణంగా ఉదయం,%రాత్రి సమయంలో ఆర్టీసీ బస్సులు డిపోలకు చేరుకోవాలన్నా గంట నుంచి 2 గంటల సమయం వృథా అవుతోందని, శివార్లలో కొత్త డిపోలు ఏర్పాటుచేస్తే సమయం ఆదాతో పాటు ప్రస్తుతం ఉన్న డిపోలపై బస్సుల ఒత్తిడి తగ్గుతుందని సీనియర్ అధికారులు చెబుతున్నారు. జిల్లాలకు ఆర్టీసీ నడిపే ఎలక్ట్రిక్ బస్సులకు రాత్రి సమయాల్లో శివారు డిపోల్లో చార్జింగ్ పెట్టుకునే సౌకర్యం ఉంటుందని ఓ ఉన్నతాధికారి తెలిపారు.

# మైనర్‌తో కలిసి యువకుడు చోరీలు



నకిరేకల్, ఆగస్టు13 (సందేశం టైమ్స్)ఓ మైనర్ ఐదు మండలాల్లో 14 దొంగతనాలు చేశాడు. కోర్టు జువైనల్ హోంకు పంపింది. ఎనిమిది నెలల అనంతరం విడుదలయ్యా డు. వచ్చిన తర్వాత మైనర్ బాలికతో కలిసి పట్టపగలే చోరీలు, నేరాలు పాల్పడుతుండటంతో పోలీసులు అరెస్టు చేశారు. నకిరేకల్ పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి నిందితుల వివరాలను విలేకర్లకు వెల్లడించారు. నకిరేకల్‌లోని చీమలగడ్డ కాలనీకి చెందిన పరడ సుమలత తన ఇంట్లోని బీరువాలో బంగారం, వెండి, కొంత నగదును గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని పీఎస్‌లో చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.%ఈ కేసు విషయమై నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు డీఎస్పీ శివరాంరెడ్డి పర్యవేక్షణలో నకిరేకల్ సీఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎస్సై లచ్చిరెడ్డి, సిబ్బంది నాలుగు టీంలుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు. ఉదయం 10 గంటల సమయంలో నకిరేకల్-తిప్పర్తి రోడ్డుపై చందుపట్ల స్టేజీ వద్ద తనిఖీలు చేస్తుండగా, అనుమానాస్పదంగా తిప్పర్తి వైపు నుంచి నకిరేకల్ వైపునకు వెళ్తున్న కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామానికి చెందిన ఎ-1 వల్లమళ్ల ప్రదీప్(22) అలియాస్ బంటిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా చోరీ వివరాలు తెలిశాయి. నిందితుడి స్వగ్రామం ఇనుపాముల.


# కర్రీ పఫ్‌లో పాము.. షాక్ అయిన మహిళ..



ఆగస్టు13 (సందేశం టైమ్స్)ఈ మధ్య కాలంలో బయట తిండి తినాలంటే గుండె దడ పుడుతోంది. తినే తిండిలో బల్లులు, ఎలుకలు, ఏకంగా పాములు కూడా దర్శన మిచ్చి షాక్ చేస్తున్నాయి. కొన్ని హోటళ్లు కనీస శుభ్రత పాటించకుండా కస్టమర్ల ఆరోగ్యాలతో.. ప్రాణాలతో ఆడుకుంటున్నాయి. నాలుగు రోజుల క్రితం ఉత్తర ప్రదేశ్, చౌబేపూర్‌లో పరోటాలో బల్లి బయటపడింది. మరో ఘటనలో పనీర్ కర్రీలో మాంసం ముక్కలు వెలుగు చూశాయి. ఈ రెండు ఘటనలు మరువక ముందే మరో సంఘటన వెలుగు చూసింది.ఈసారి మహిళ తింటున్న కర్రీ పఫ్‌లో ఏకంగా పాము బయటపడింది. ఈ సంఘటన తెలంగాణలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మహబూబ్ నగర్ జిల్లా, జడ్చర్లలోని జౌఖీనగర్‌కు చెందిన శ్రీశైల అనే మహిళ సాయంత్రం తన పిల్లలను స్కూలు నుంచి ఇంటికి తీసుకువస్తూ ఉంది. మార్గం మధ్యలో ఓ బేకరీ దగ్గర ఎగ్‌పఫ్, కర్రీపఫ్ కొనుగోలు చేసింది. ఎగ్‌పఫ్‌ను పిల్లలిద్దరూ బేకరీ దగ్గరే తినేశారు. కర్రీ పఫ్‌ను శ్రీశైల ఇంటికి పార్శిల్ తీసుకువచ్చింది.ఆమె ఇంటికి వెళ్లిన తర్వాత కర్రీ పఫ్ తింటూ ఉండగా అందులో చచ్చిన పాము పిల్ల బయటపడింది. దాన్ని చూసి ఆమె షాక్ అయింది. వెంటనే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు సీఐ బేకరీ దగ్గరకు వెళ్లి విచారణ చేశారు. అనంతరం ఈ విషయంపై ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కు సమాచారం ఇచ్చారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అభిప్రాయం ప్రకారం చర్యలు తీసుకోవడానికి సిద్ధమయ్యారు. ఇక, కర్రీ పఫ్‌లో పాము వెలుగు చూసిన ఘటన తాలుకా ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



# క్రీడావార్తలు



## గిల్ రాకతో సంజూకు చోటెక్కడ

టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు ఆసియాకప్ టీ20 జట్టులో చోటు దక్కడం దాదాపు ఖాయంగానే కనిపిస్తోంది. దీంతో అతను ఏడాది విరామం తర్వాత పొట్టి ఫార్మాట్ ఆడబోతుండడంతో పాటు జట్టు వైస్ కెప్టెన్‌గానూ మారే అవకాశం ఉంది. అయితే, తన కెరీర్‌లో ఆడిన 21 మ్యాచ్‌ల్లో గిల్ ఓపెనర్‌గానే బరిలోకి దిగాడు. దీంతో ఆసియాకప్‌లోనూ అతను అభిషేక్ శర్మకు జతగా ఇన్నింగ్స్ ఆరంభించవచ్చు. అదే జరిగితే ఇప్పటిదాకా ఓపెనర్‌గా ఆడుతున్న సంజూ శాంసన్ పరిస్థితి ఏమిటన్న చర్చ మొదలైంది. భారత్ తరఫున 14 టీ20ల్లో టాపార్డర్‌లో బరిలోకి దిగిన శాంసన్ 182.20 స్ట్రయిక్ రేట్‌తో 512 పరుగులు సాధించాడు. అంతేకాకుండా




ఓ క్యాలెండర్ ఏడాదిలో భారత్ తరఫున మూడు సెంచరీలు సాధించిన ఏకైక బ్యాటర్‌గా నిలిచాడు. ఇవన్నీ అతను ఓపెనర్‌గా సాధించినవే. ఇలాంటి నేపథ్యంలో శాంసన్‌ను మరో స్థానంలో ఆడించడం ఎంతమేరకు సబబనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. శాంసన్ కెరీర్‌లో భారత్ తరఫున మూడు టీ20ల్లో మాత్రమే వన్‌డౌన్‌లో దిగాడు. అయితే ఓవరాల్‌గా ఈ ఫార్మాట్‌లో అతడికి మూడో స్థానంలో 133 ఇన్నింగ్స్ ఆడిన అనుభవముంది. 3 సెంచరీలతో 4,136 పరుగులు సాధించాడు. అందుకే ఆసియాకప్‌లో గిల్, అభిషేక్‌తో ఓపెనింగ్ చేయిస్తే ఆ తర్వాత స్థానంలో శాంసన్‌ను ఆడించడం ఉత్తమం. లేని పక్షంలో అతడికి బెర్త్ కష్టమే అవుతుంది. సహజంగా కెప్టెన్ సూర్యకుమార్ నెంబర్ 4లో వస్తుంటాడు. తిలక్, హార్దిక్ ఆ తర్వాత వస్తారు కాబట్టి శాంసన్‌కు ఓపెనర్‌గా కాకుంటే వన్‌డౌన్ స్థానమే సరిపోతుంది. ఇక, ఈ టోర్నీ కోసం శాంసన్ తన సన్నాహకాలను ఆరంభించాడు. మంగళవారం తిరువనంతపురంలోని ఓ స్టేడియంలో కేరళ పోలీసులతో కలిసి ప్రాక్టీస్ చేసిన ఫొటోను ఇన్‌స్టాలో పోస్ట్ చేశాడు.

## నాలుగోసారి ఐసీసీ అవార్డు

న్యూఢిల్లీ: ఇటీవలి ఇంగ్లండ్ పర్యటనలో పరుగుల వరద పారించిన టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఐసీసీ 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డుకు ఎంపికయ్యాడు. జులై నెలకుగాను గిల్ ఈ అవార్డును అందుకోనున్నాడు. ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్, దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ వియాన్ ముల్డర్‌లను అధిగమించి గిల్ ఈ పురస్కారాన్ని దక్కించుకున్నాడు. ఇక, ఈ అవార్డుకు



ఎంపికవడం గిల్‌కిది నాలుగోసారి. ఈ క్రమంలో అత్యధికసార్లు అవార్డు గెలుచుకున్న తొలి క్రికెటర్‌గా గిల్ సరికొత్త రికార్డు సృష్టించాడు.

## కారు కొన్నాడు కానీ



లఖ్‌నవూ: భారత పేసర్ ఆకాశ్‌దీప్ ఎంతో ఇష్టపడి కొనుక్కున్న ఫార్చ్యూనర్ కారు కారణంగా వివాదంలో చిక్కుకున్నాడు. హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్ లేకుండానే ఆ వాహనాన్ని తిప్పుతున్నం దుకు ఉత్తరప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ అతడికి నోటీస్ జారీ చేసింది. నిబంధనల ప్రకారం ప్రతీ కొత్త వాహనం హై సెక్యూరిటీ నెంబర్‌ప్లేట్‌తోనే బయటికి రావాలి. మరోవైపు కారును రిజిస్ట్రేషన్ లేకుండానే అప్పగించినందుకు డీలర్ సన్నీ మోటార్స్‌కు షోకాజ్ నోటీస్ జారీ చేయడంతో పాటు నెలరోజుల నిషేధం విధించింది.

## రాజ్యసభలోనూ పాస్
## క్రీడా బిల్లుకు పార్లమెంట్ ఆమోదం

%న్యూఢిల్లీ: చారిత్రక జాతీయ క్రీడా పాలన బిల్లుకు ఉభయ సభల ఆమోదం లభించింది. లోక్‌సభలో నెగ్గిన 24 గంటల తర్వాత రాజ్యసభలో కూడా బిల్లు పాసైంది. రాష్ట్రపతి ఆమోదంతో త్వరలో చట్టరూపం దాల్చనుంది. జాతీయ డోపింగ్ నిరోధక సవరణ బిల్లుకు కూడా పార్లమెంట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణకు నిరసనగా విపక్షాలు వాకౌట్ చేసిన సమయంలో కేంద్ర క్రీడాశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ బిల్లును మంగళవారం రాజ్యసభలో ప్రవేశపెట్టారు. '20 దేశాల్లో క్రీడా చట్టాలున్నాయి. భారత్‌ను 21వ దేశంగా నిలపమని కోరుతున్నాన'ని సభలో చర్చ సందర్భంగా మాండవీయ వ్యాఖ్యానించారు. కొత్త బిల్లు కారణంగా పరిపాలనలో పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. అంతేకానీ ప్రభుత్వ నియంత్రణ, జోక్యం ఏమాత్రం ఉండవని స్పష్టం చేశారు. అయితే, ప్రభుత్వం బలప్రదర్శనతో బిల్లును పాస్ చేసుకొందని కాంగ్రెస్ పార్టీ నేత జైరాం రమేష్ విమర్శించారు. ఇది బీసీసీఐకి మేలు చేసేలా ఉందని ఎక్స్‌లో పోస్టు చేశారు. క్రీడా బిల్లును భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అధ్యక్షురాలు, ఎంపీ పీటీ ఉష స్వాగతించింది. 2036 ఒలింపిక్స్ ఆతిథ్యానికి భారత్ బిడ్



వేసేందుకు సన్నద్ధమవుతున్న తరుణంలో సరైన దిశగా అడుగులు పడుతున్నాయని పేర్కొంది. ఈ క్షణం కోసమే తాను ఎదురుచూస్తున్నట్టు సభలో తెలిపింది. దేశ క్రీడారంగంలో నూతన బిల్లు ఓ మైలురాయి అని హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ టిర్కే ప్రశంసించాడు. బీసీసీఐ అధ్యక్షుడిగా రోజర్ బిన్నీ సెప్టెంబరు వరకు ఆ పదవిలో కొనసాగనున్నాడు. గతనెలలోనే బిన్నీకి 70 ఏళ్లు నిండాయి. అయితే, కొత్త క్రీడా బిల్లులో 75 ఏళ్ల వరకు వెసులుబాటు కల్పించారు.

## దీప్తి 2 ఐసీసీ
## మహిళల టీ20 ర్యాంకింగ్స్

దుబాయ్: టీమిండియా స్టార్ దీప్తి శర్మ ఐసీసీ మహిళల టీ20 ర్యాంకింగ్స్‌లో బౌలర్‌గా అగ్రస్థానానికి చేరేందుకు అడుగు దూరంలో నిలిచింది. మంగళవారం ప్రకటించిన తాజా ర్యాంకింగ్స్‌లో దీప్తి ఓ స్థానం మెరుగుపరచుకొని 732 రేటింగ్ పాయింట్లతో రెండో ర్యాంక్‌కు ఎగబాకింది. ఇక, ఆస్ట్రేలియాకు చెందిన అనబెల్ సదర్లాండ్ (736) నెంబర్‌వన్‌గా నిలిచింది. ఆల్‌రౌండర్లలో దీప్తి శర్మ మూడో ర్యాంక్‌లో నిలిచింది. హేలీ మాథ్యూస్ టాప్ ఆల్‌రౌండర్‌గా




ఉంది. బ్యాటర్ల జాబితాలో స్మృతీ మంధాన నెంబర్‌వన్ నుంచి రెండో ర్యాంక్‌కు పడిపోయింది. నాట్ సివర్ బ్రంట్ (ఇంగ్లండ్) టాప్ బ్యాటర్‌గా చోటు దక్కించుకుంది.



## రాజ్యసభలోనూ పాస్ క్రీడా బిల్లుకు పార్లమెంట్ ఆమోదం

%బుడాపెస్ట్: పోల్‌వాల్ట్ కింగ్ అర్మాండ్ డుప్లాంటిస్ మరోసారి అసాధారణ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. పోల్‌వాల్ట్‌లో మళ్లీ ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. మంగళవారం ఇక్కడ జరిగిన ఇస్త్వాన్ గ్యులాయ్ మెమోరియల్ మీట్‌లో డుప్లాంటిస్.. 6.29 మీటర్ల దూరంతో కొత్త ప్రపంచ రికార్డు నమోదు చేశాడు. ఈ ఏడాది జూన్‌లో సొంతగడ్డపై జరిగిన స్టాక్‌హోమ్ డైమండ్ లీగ్‌లో నమోదుచేసిన ప్రదర్శన (6.26 మీ.)కు ఇది ఓ సెంటీ మీటర్ అదనం. ఓవరాల్‌గా డుప్లాంటిసకు ఇది 13వ ప్రపంచ రికార్డు కావడం విశేషం. 25 ఏళ్ల డుప్లాంటిస్.. తన కెరీర్‌లో ఇప్పటికే రెండు ఒలింపిక్ స్వర్ణాలు, రెండు ప్రపంచ చాంపియన్‌షిప్ స్వర్ణాలు గెలిచాడు.

## ప్రేయసితో రొనాల్డో నిశ్చితార్థం



రియాద్: ఫుట్‌బాల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డో తన చిరకాల ప్రేయసి జార్జినా రోడ్రిగ్వెజ్‌తో నిశ్చితార్థం చేసుకున్నాడు. ఈ విషయాన్ని జార్జినా సోషల్ మీడియా ద్వారా మంగళవారం ప్రకటించింది. నిశ్చితార్థం సందర్భంగా రొనాల్డో తనకు తొడిగిన ఉంగరం ఫొటోను 31 ఏళ్ల జార్జినా ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. తొలిసారిగా 2016లో మాడ్రిడ్‌లోని ఓ షాప్‌లో కలుసుకున్న వీరిద్దరు.. అప్పటినుంచి కలిసే ఉంటున్నారు. కానీ, ఇన్నాళ్లకు తమ బంధాన్ని అధికారికంగా ప్రకటించారు. రొనాల్డో ద్వారా జార్జినా ఇద్దరు పిల్లలకు జన్మనిచ్చింది. కాగా, 40 ఏళ్ల రొనాల్డోకు మరో ముగ్గురు సంతానం ఉన్నారు. వీరిలో ఒకరు రొనాల్డో మొదటి భార్యకు జన్మించగా.. మరో ఇద్దరిని రొనాల్డో సరోగసి ద్వారా కన్నాడు. మొత్తం ఐదుగురు పిల్లలు రొనాల్డో, జార్జినా వద్దే పెరుగుతున్నారు.

## రూ. 100 కోట్ల పరువు నష్టం దావాపై
## సంచలన నిర్ణయం

చెన్నై, ఆగస్ట్ 12: చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్ ఫిక్సింగ్ కేసు విచారణను త్వరిత గతిన పూర్తి చేయాలని మద్రాస్ హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో భారత క్రికెట్ మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని స్టేట్‌మెంట్ రికార్డు చేయాలని సూచించింది. అతడి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసేందుకు అడ్వకేట్ కమిషనర్‌ను సైతం ఇప్పటికే నియమించింది. అయితే ఈ కేసులో తన వాంగ్మూలాన్ని నమోదు చేసేందుకు.. ఈ ఏడాది అక్టోబర్ 20 లేకుంటే డిసెంబర్ 10వ తేదీలలో తాను అందుబాటులో ఉంటానని కోర్టుకు ఎంఎస్ ధోని స్పష్టం చేశారు. 2013లో ఐపీఎల్ బెట్టింగ్ కుంభకోణం జరిగింది. ఈ వ్యవహారంపై వివిధ టీవీ చానెళ్లలో పలు చర్చా కార్యక్రమాలు జరిగాయి. ఈ చర్చల సందర్భంగా ఈ బెట్టింగ్ కుంభకోణంలో ఎంఎస్ ధోని పాత్ర కూడా ఉందంటూ పలువురు ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలో దీనిపై ఎంఎస్ ధోని స్పందించారు. తన పరువు ప్రతిష్టలకు భంగం కలిగించేలా వివిధ మీడియా సంస్థలుతోపాటు పలువురు జర్నలిస్టులు వ్యవహరించారంటూ చెన్నై హైకోర్టును ఆయన ఆశ్రయించారు. ఆ క్రమంలో ఆయా సంస్థలతోపాటు జర్నలిస్టులపై రూ. 100 కోట్ల పరువు నష్టం దావా వేశారు. అందుకు సంబంధించిన కేసును చెన్నై హైకోర్టు మంగళవారం విచారించింది. అందులోభాగంగా ఈ కేసు విచారణను త్వరిత గతిన చేపట్టి పూర్తి చేయాలని ఆదేశించింది. 2013 ఐపీఎల్




మ్యాచ్‌లో స్పాట్ ఫిక్సింగ్ జరిగింది. అందులో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే), రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్)లతోపాటు పలువురు ఆటగాళ్ల ప్రమేయం ఉందంటూ విమర్శలు వెల్లువెత్తాయి. ఈ వ్యవహారంపై జస్టిస్ లోథా కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ విచారణ జరిపిన నివేదికను అందజేసింది. ఈ నివేదికలో చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్‌పై నిషేధం విధించాలని ఆ కమిటీ సిఫార్స్ చేసింది.

# బిజినెస్



## అపోలో లాభం రూ 433 కోట్లు




ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంలో అపోలో హాస్పిటల్స్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ కన్సాలిడేటెడ్ నికర లాభం 42 శాతం వృద్ధి చెంది రూ.433 కోట్లకు చేరుకుంది. గత ఏడాది ఇదే కాలంలో నికర లాభం రూ.305 కోట్లుగా ఉంది. సమీక్షా త్రైమాసికంలో మొత్తం రెవెన్యూ కూడా 15 శాతం వృద్ధితో రూ.5,086 కోట్ల నుంచి రూ.5,842. కోట్లకు పెరిగింది. కీలకమైన హెల్త్‌కేర్ సర్వీసులు, డయాగ్నోస్టిక్స్, డిజిటల్ హెల్త్ వ్యాపారాలు మంచి పనితీరును కనబరచటం ఎంతగానో కలిసి వచ్చిందని అపోలో హాస్పిటల్స్ చైర్మన్ ప్రతాప్ సీ రెడ్డి తెలిపారు.

## నేడు దేశంలో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..



ఇంటర్నెట్ డెస్క్: దేశంలో బంగారం ధరలు క్రమంగా తగ్గుతున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం,నిన్నటితో పోలిస్తే నేడు (ఆగస్టు 13) బంగారం ధరలు మరోసారి స్వల్పంగా తగ్గాయి. ప్రస్తుతం దేశంలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,02,280గా ఉంది. ఇక కిలో వెండి ధర నిన్నటితో పోలిస్తే మార్పులు లేకుండా రూ. ?1,17,000 వద్ద కొనసాగుతోంది. ఇక పది గ్రాముల ప్లాటినం ధర రూ.37,130గా ఉంది

## ఆర్‌సీ ప్లాస్టో నుంచి ట్యాంక్ స్టాండ్

హైదరాబాద్: వాటర్ స్టోరేజీ సొల్యూషన్స్ సంస్థ ఆర్‌సీ ప్లాస్టో ట్యాంక్స్ అండ్ పైప్స్ లిమిటెడ్.. మార్కెట్లోకి ప్లాస్టో ట్యాంక్ స్టాండ్‌ను తీసుకువచ్చింది. వాటర్ ట్యాంకుల నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఈ స్టాండ్‌లను డిజైన్ చేసినట్లు కంపెనీ వెల్లడించింది. సాంప్రదాయ సిమెంట్ స్టాండ్స్‌తో ట్యాంక్ పగిలిపోవటం, నీరు లీకేజీ కావటంతో పాటు ట్యాంక్ చుట్టుపక్కల చెత్తా చెదారం పేరుకుపోతుందని, దీన్ని దృష్టిలో పెట్టుకుని వంద శాతం ఫుడ్ గ్రేడ్ ప్లాస్టిక్‌తో ప్లాస్టో ట్యాంక్ స్టాండ్‌ను డిజైన్ చేసినట్లు తెలిపింది. ఏడు అంగుళాల ఎత్తుతో కూడిన ఈ స్టాండ్‌తో ట్యాంక్ కింది భాగంపై ఎలాంటి ఒత్తిడి పడదని పేర్కొంది.




అంతేకాకుండా ట్యాంక్ చుట్టుపక్కల శుభ్రంగా ఉంచవచ్చని తెలిపింది. పదేళ్ల వారంటీతో కూడిన ఈ స్టాండ్ దేశవ్యాప్తంగా ఉన్న ప్లాస్టో డీలర్ల వద్ద అందుబాటులో ఉంటుందని ఆర్‌సీ ప్లాస్టో వెల్లడించింది.

## అదానీలపై మోదీ సర్కారు ప్రేమ

న్యూఢిల్లీ: నరేంద్ర మోదీ సర్కారు అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ, ఆయన దగ్గరి బంధువు సాగర్ అదానీలపై అలవిమాలిన ప్రేమ చూపిస్తోందని అమెరికా స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ 'సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ కమిషన్ (ఎస్ఈసీ) పరోక్షంగా ఆరోపించింది. ఆంధ్రప్రదేశ్‌తో సహా కొన్ని రాష్ట్రాల్లో సౌర విద్యుత్ ప్రాజెక్టుల కోసం వీరు ముడుపులు చెల్లించినట్టు వచ్చిన ఆరోపణలపై ఈ ఏడాది ఫిబ్రవరిలో తాము జారీ చేసిన సమన్లను.. మోదీ సర్కారు ఇప్పటికీ వారికి అందజేయలేదని న్యూయార్క్‌లోని ఈస్ట్రన్ డిస్ట్రిక్ట్ కోర్టు న్యాయమూర్తి జేమ్స్ ఆర్ చో కి ఎస్ఈసీ తెలిపింది. గత ఏడాది నవంబరులో అదానీలపై తాము నమోదు చేసిన కేసుకు సంబంధించిన సమన్లను భారత్‌లో ఉంటున్న అదానీలకు అందజేయాలంటే భారత




ప్రభుత్వ సహాయం తప్పనిసరని పేర్కొంది. వీరికి సమన్లు అందజేయమని ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి భారత ప్రభుత్వ న్యాయ మంత్రిత్వ శాఖను కోరుతున్నా ఇప్పటి వరకు ఉలుకూపలుకు లేదని ఎస్ఈసీ కోర్టుకు తెలిపింది.

## అత్యంత విలువైన కుటుంబ వ్యాపారాల్లో అంబానీలదే హవా




ముంబై: ఈ ఏడాదికి గాను దేశంలోని తొలి తరం పారిశ్రామికవేత్తలు, వారసులకు చెందిన అత్యంత విలువైన కుటుంబ వ్యాపారాల జాబితా మంగళవారం విడుదలైంది. బార్‌క్లేస్ ప్రైవేట్ క్లయింట్స్, హురున్ ఇండియా సంయుక్తంగా రూపొందించిన ఈ నివేదిక ప్రకారం.. వారసుల నిర్వహణలోని విలువైన వ్యాపారాల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీ కుటుంబానిదే అగ్రస్థానం. అంబానీ కుటుంబ వ్యాపార విలు వ రూ.28.23 లక్షల కోట్లు. తొలి తరం కుటుంబ వ్యాపారాల్లో నం.1గా ఉన్న అదానీ గ్రూప్ విలువ రూ.14.01 లక్షల కోట్లతో పోలిస్తే రెండింతలు ఇది. అంతేకాదు, దేశ జీడీపీలో దాదాపు 12 శాతానికి సమానం. ఈ లిస్ట్‌లో అంబానీకి అగ్రస్థానం లభించడం ఇది రెండోసారి. గత ఏడాదితో పోలిస్తే, ఈ కుటుంబ వ్యాపార విలువ 10 శాతం పెరిగిందని బార్‌క్లేస్-హురున్ రిపోర్టు వెల్లడించింది. ఆదిత్య బిర్లా గ్రూప్‌నకు చెందిన కుమార మంగళం బిర్లా కుటుంబం రూ.6.47 లక్షల కోట్ల విలువతో రెండో స్థానంలో ఉండగా.. జేఎస్‌డబ్ల్యూ స్టీల్‌కు చెందిన జిందాల్ ఫ్యామిలీ రూ.5.71 లక్షల కోట్ల నెట్‌వర్త్‌తో మూడో స్థానంలో ఉంది. ఈ టాప్-3 కుటుంబ వ్యాపారాల మొత్తం విలువ రూ.40.4 లక్షల కోట్లు. ఫిలిప్పీన్స్ జీడీపీకి సమానమిది. నివేదికలోని మరిన్ని విషయాలు..తొలి తరం కుటుంబ వ్యాపారాల్లో అదానీ గ్రూప్‌నకు చెందిన గౌతమ్ అదానీ ఫ్యామిలీ వరుసగా రెండోసారి నం.1గా నిలిచింది. సీరమ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన పూనావాలా కుటుంబం రూ.2.3 లక్షల కోట్ల నెట్‌వర్త్‌తో రెండో స్థానంలో ఉంది.తెలుగు వారి విషయానికొస్తే.. తొలితరం, మలి తరం నిర్వహణలోని 14 కుటుంబాల వ్యాపారాలకు ఈ జాబితాలో చోటు దక్కింది. మలి తరం విభాగంలో 9, తొలి తరం నిర్వహణలో 5 కుటుంబ వ్యాపారాలున్నాయి. మలి తరం సారథ్య వ్యాపారాల్లో డాక్టర్ రెడ్డీస్‌కు చెందిన ఫ్యామిలీ, తొలి తరం నాయకుల్లో దివీస్ లేబొరేటరీస్‌కు చెందిన మురళి దివి కుటుంబం అగ్రస్థానాల్లో ఉన్నాయి.

## తగ్గిన నాట్కో లాభం




: నాట్కో ఫార్మా.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంలో రూ.480 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని ప్రకటించింది. గత ఏడాది ఇదే కాలం లాభం రూ.668 కోట్లతో పోల్చితే 28 శాతం క్షీణించింది. అమెరికా ఉత్పత్తుల పోర్టుఫోలియోపై ధరల ఒత్తిడి, ఆర్ అండ్ డీ వ్యయాలు గణనీయంగా పెరగటం కంపెనీ పనితీరుపై ప్రభావం చూపించింది. త్రైమాసిక సమీక్షా కాలంలో మొత్తం ఆదాయం కూడా రూ.1,410 కోట్ల నుంచి రూ.1,390 కోట్లకు తగ్గింది. ఈ కాలంలో కంపెనీ ఏపీఐ వ్యాపారం రూ.52.6 కోట్లుగా ఉండగా దేశీయ ఫార్ములేషన్స్ వ్యాపారం రూ.107 కోట్లు, ఫార్ములేషన్స్ ఎగుమతులు రూ.1,126.50 కోట్లుగా ఉన్నాయి. కాగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను కంపెనీ బోర్డు రూ.2 ముఖ విలువ కలిగిన ప్రతి షేరుకు రూ.2 మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది.

## ఫార్మా లాజిస్టిక్స్ కోసం సెల్సియస్ ప్లస్




టెక్నాలజీ ఆధారిత లాజిస్టిక్స్ సేవలందిస్తున్న సెల్సియస్ కంపెనీ.. ఫార్మా రంగానికి అవసరమైన లాజిస్టిక్స్ అందించడం కోసం సెల్సియస్ ప్లస్ విభాగాన్ని ప్రారంభించింది. సాధారణ లాజిస్టిక్స్‌కి భిన్నంగా ఫార్మా రంగానికి ఉష్ణోగ్రత నియంత్రణ, సకాలంలో గమ్యానికి వస్తువులు చేర్చడం వంటి ప్రత్యేక అవసరాలుంటాయని, అవన్నీ అందించగల సమర్థవంతమైన రవాణా విభాగాన్ని ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతోనే ఫార్మా ప్లస్‌ను ప్రారంభించామని కంపెనీ వ్యవస్థాపకుడు, సీఈఓ స్వరూప్ బోస్ తెలిపారు. ఈ విభాగం పై తాము రూ.50 కోట్లు ఇన్వెస్ట్ చేస్తున్నట్లు తెలి పారు. 18 నెలల కాలంలో రూ.100 కోట్ల వార్షిక రికరింగ్ ఆదాయం సాధించాలనుకుంటున్నట్టు చెప్పారు.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006